# రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు - రైతు అవగాహన కారక్రమము


**తెల్కపల్లి : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** దాసుపల్లి గ్రామం రైతు ముంగిట్ల శాస్త్రవేత్తలు ".






రైతు అవగాహన కార్యక్ర మం నిర్వహించడం జరిగినది., ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ-విశ్వవిద్యాలయం, పోలెం కేంద్రం ఆధ్వర్యం లో శాస్త్రవేత్తలతో రైతుల అవగాహన కార్యక్రమా లె 'భాగంగా '6' అంశాల పైన అవగాహన కల్పించడం జరిగినది.ముఖ్యంగా ఈ కార్యక్రమంలో చర్చించిన అంశాలు తక్కువ యూరియు వాడండి - సాగు ఖర్చును తగ్గించండి అని నేల మొక్క ఆరోగ్యాని ప్రాముఖ్యత గురించి వివరించారు. సేంద్రియ వ్యవసాయం, పచ్చిరొట్ట ఎరువుల యొక్క ఉపయోగాలు బిందు సేవ్యం - ఆయిల్ ఫాం సాగు గురించి తెలిపారు .రాబోయే పరిస్థితుల్లో మరియు వాతావారానికి అగుగుణంగా నీటి ఎద్దడి ని వాతావరణ మార్పుల గురించి మార్కెట్ యొక్క డిమాండ్ ని తట్టుకోగల పంటలని దృష్టిలో ఉంచుకొని ఎంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా వరిలో సన్నరకాలు అయిన కే ఎన్ ఎం -1638 ( 50), 8022 తెలంగాణ ఎన్ ఆర్ ఎన్ -15048), మరియు దొడ్డు రకం వరి విత్తనాలు కే ఎన్ ఎం-118 (సఫల ), యం టి యూ -1010 సాగు చేసుకోవాలని సూచించారు .నీటి ఎద్దడిని తట్టుకొనే పంటలు పత్తి, కంది, జన్న, సజ్జలు, ఆముదం వంటి పంటలు ఎంచుకోవాలని సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన. స్థానం, పాలెం శాస్త్రవేత్తలు దే యం. కడ సిద్ధప్ప, శ్రీమతి జి. పార్వతి డా॥ ఆర్. సాయి మిత్ర వ్యవసాయ కళాశాల విధ్యార్థులు, వివిధ గ్రామాల సర్పంచులు -రైతులు - వ్యవసాయ విస్తరణ అధికారులు ,మరియు పాల్గొన్నారు .ఈ కారక్రమంలో ముఖ్య అతిధులు -బి,పూర్ణ చంద్రారెడ్డి-సంచాలకులు ( ఏ డి ఏ )- నాగర్ కర్నూల్ అధికారిని్రా. నర్మద వ్యవసాయ మండల అధికారిని పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ గారు




**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**
కొండమల్లేపల్లి మండలంలోని చింతకుంట్ల, కోర్రోని తండాకు చెందిన కొర్ర సాల - కిషన్ నాయక్ గారి కుమారుడు వివాహా (రిసెప్షన్)వేడుక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్,కొర్ర తండా సర్పంచ్ బుజ్జి లక్ష్మణ్ నాయక్,నాయకులు నారాయణ నాయక్, శ్రీను నాయక్ (వాటర్ ప్లాట్ ),ఉపసర్పంచ్ నాగరాజు నాయక్, మాజీ సర్పంచ్ లచ్చిరాం నాయక్, లాల్ సింగ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ లతా పాండు నాయక్, శ్రీను నాయక్,బాలా నాయక్, శంకర్ నాయక్, నిమ్మ నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిసెట్ పరీక్షకు విద్యార్థులు సిద్ధంకండి - జిల్లా కన్వీనర్ మదన్ మోహన్

**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :**
జిల్లాలో పాలీసెట్-2026 పరీక్షకు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించిందని జిల్లావ్యాప్తంగా మొత్తం 2,912 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు పాలీసెట్ జిల్లా కన్వీనర్ మదన్ మోహన్ తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా పాలిటెక్నిక్ కోర్సులపై విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. టెక్నికల్ విద్య ద్వారా తక్కువ కాలంలోనే ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉండటంతో ఈ కోర్సులకు ఆదరణ పెరుగుతోందని వివరించారు.పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మెరుగైన మార్గదర్శకత్వం అందించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత కోచింగ్ తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.



ఈ కోచింగ్‌లో అనుభవజ్ఞులైన అధ్యాపకులు బోధన అందిస్తూ, పరీక్ష నమూనా, ముఖ్య ప్రశ్నలు, సమయ నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.అదనంగా, విద్యార్థుల సౌకర్యార్థం జిల్లాలో మొత్తం 9 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాలను జీపీఎస్ మ్యాపింగ్ ద్వారా సులభంగా గుర్తించి చేసుకోవచ్చునని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి, తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ పరీక్షకు సిద్ధమైతే మంచి ర్యాంకులు సాధించగలరని పాలిసెట్ జిల్లా కన్వీనర్ మదన్ మోహన్ సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడం మంచి విషయమని పేర్కొన్నారు.మే 13న నిర్వహించనున్న పాలీసెట్-2026 పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొర్ర చందు నాయక్ కొర్ర తండ సర్పంచ్



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య**
పట్టణం కొర్ర తండాలో కోర్ర సురేష్ నాయక్ కు ఇందిరమ్మ ఇల్లు రావడంతో ఇల్లు పూర్తి చేసి గృహ ప్రవేశించడంతో ముఖ్య అతిథిగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు నాయక్ పాల్గొనడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి వారి కళ్ళలో వెలుగు నింపినందుకు కాంగ్రెస్ పార్టీకి దేవరకొండ ఎమ్మెల్యే శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ గారికి ధన్యవాదాలు తెలియచేస్తూ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి అతిథిగా పిలిచినందుకు సురేష్ కుటుంబ సభ్యులకు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు చందు నాయక్ తెలియచేశారు ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ సర్పంచ్ మరియు రాజేందర్ మాజీ సర్పంచ్ నరియా నాయక్ గ్రామ పెద్దలు శంకర్ నాయక్ సాయిరాం నాయక్ కొర్ర తండా గ్రామపంచాయతీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా ఎన్నికైన దేవరకొండ మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులను శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్




**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**
దేవరకొండ మున్సిపాలిటీ కో ఆప్షన్ ఎన్నికను పురపాలిక కార్యాలయంలో చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కమీషనర్ పూర్ణ చందర్ గారి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ ప్రత్యేక సమావేశం మరియు కో ఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో పాల్గొని,నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన దేవరకొండ మున్సిపాలిటీ నాలుగురు కో ఆప్షన్ సభ్యులను అభినందించి, శు



భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మున్సిపల్ చైర్మన్ గారు మాట్లాడుతూ.... ఎన్నికైన సభ్యులు దేవరకొండ పట్టణ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై కౌన్సిల్ సభ్యులకు సలహాలు సూచనలు అందజేయాలని కోరారు.కాంగ్రెస్ తరుపున బరిలో నిలిచిన నాలుగురు కోఆప్షన్ సభ్యులు ఏకగ్రీవంగా విజయం సాధించడంతో తమ పాలకవర్గానికి మరింత బలం చేకూరిందని తెలిపారు.ఈ ఎన్నికల్లో 12 మంది కాంగ్రెస్ కౌన్సిల్ సభ్యులతోపాటు ఆరుగురు బీఆర్ఎస్ సభ్యులు, ఒక్కరు ఇండిపెండెంట్, ఒక్కరు బీజేపీ కూడా మద్దతు తెలుపుతూ చేయి ఎత్తి బలపరచడంతో నాలుగు స్థానాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కైవసం చేసుకుంది.

. జనరల్ (జనరల్) - గార్లపాటి దామోదర్ శివ లింగం
. జనరల్ (మహిళా) - నేతాళ్ళ భాగ్యలక్ష్మి శ్రీనివాసులు
మైనారిటీ (జనరల్)
మైనోద్దిన్ అమిరోద్దిన్
మైనారిటీ (మహిళా) - ఏకుల శిపోరమ్మ సుదర్శన్



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించాలని కో ఆప్షన్ సభ్యులను సూచించారు.

దేవరకొండ మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన సభ్యులందరికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.ప్రజా సేవలో మీ అనుభవం, నిబద్ధత దేవరకొండ పట్టణ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని ఆకాంక్షించారు.

దేవరకొండ మున్సిపాలిటీలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, స్వచ్ఛత, పారదర్శక పాలన కోసం మీరు చిత్తశుద్ధితో కృషి చేస్తారని నమ్ముతున్నాను.


దేవరకొండ అభివృద్ధి పథంలో మీరు ముందుకు సాగేందుకు నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది.

మనందరం ఐక్యతతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం.మీ భవిష్యత్ కార్యక్రమాలు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జి. గిరిబాబు

**భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి అవినాష్:**
వనపర్తి, ఏప్రిల్-28: వనపర్తి నూతన డీఎస్పీగా జి. గిరిబాబు అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారుమహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల జిల్లా పోలీసు శిక్షణ కళాశాలలో డీఎస్పీగా విధులు నిర్వహించిన గిరిబాబు గారు, బదిలీపై వనపర్తి డీఎస్పీగా నియమితులయ్యారు.ఇప్పటివరకు వనపర్తి డీఎస్పీగా సేవలందించిన వెంకటేశ్వరరావు హైదరాబాద్ డిజిపి కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన డిఎస్పీ మాట్లాడుతూ వనపర్తి సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడడం తన ముఖ్య



బాధ్యతగా భావిస్తున్నట్లు నూతన డీఎస్పీ జి గిరిబాబు తెలిపారు. నేరాల నియంత్రణలో ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పుతూ పోలీసింగ్ విధానాన్ని మరింత బలోపేతం చేస్తామని, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే పోలీసింగ్ అందిస్తామని తెలిపారు పోలీసుశాఖ ప్రజల రక్షణ కోసం నిబద్ధతతో పనిచేసే సేవా సంస్థ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం నా ప్రాధాన్యత నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటూనే, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునే విధంగా పనిచేస్తాం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అత్యంత కీలకమని పోలీసు అధికారులందరు ప్రజలతో కలిసి పనిచేయాలని ఆయన అన్నారు.

# శంకర్‌పల్లిలో చైల్డ్ సేఫ్టీ వీక్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**- కౌమార గర్భధారణ, పలాయన ఘటనల నివారణకు సమిష్టి కృషి అవసరం: ఆర్డీఓ పార్థసారథి రెడ్డి**




**శంకర్‌పల్లి ఏప్రిల్ 28 భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి / చేవెళ్ల నియోజకవర్గం :**-99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా శంకర్‌పల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం చైల్డ్ సేఫ్టీ వీక్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వృద్ధుల సంక్షేమ శాఖతో పాటు మున్సిపల్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఆర్డీఓ పార్థసారథి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చిన్నారుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా కౌమార గర్భధారణ, పలాయన ఘటనలు వంటి సమస్యలను నివారించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అనంతరం ార్యక్రమానికి హాజరైన కిశోర బాలికలు, తల్లిదండ్రులతో చిన్నారుల రక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే అవగాహన సందేశాలతో సంతకాల సేకరణ కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ సాతా ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఏ.యోగేష్, ఎంపీవో గిరిరాజు, డాక్టర్ రేవతి రెడ్డి, ఎస్సై మంజుల, ఏసీడీపీవో హర్షవర్ధని, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, మెప్మా సభ్యులు, కిశోర బాలికలు, పాల్గొన్నారు.

# తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాలు, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు

**- డీఎస్పీ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరు, విద్యార్థినులకు దిశానిర్దేశం**






**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య**
దేవరకొండ: ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం తెలంగాణ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగ నిర్మూలన, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ మరియు ఐసిడిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా డీఎస్పీ శ్రీనివాసరావు హాజరయ్యారు. మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే అనర్థాలను విద్యార్థినులకు వివరించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఆడపిల్లల భవిష్యత్తును నాశనం చేస్తాయని తెలిపారు. అనుమానం వస్తే 1098 చైల్డ్‌లైన్‌కు, డ్రగ్స్ సమాచారం ఉంటే 100కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో మైనంపల్లి సర్పంచ్ కొర్ర రాంసింగ్, ఐ సి డి ఎస్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, సీడీపీఓ, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. హరిప్రియ మాట్లాడుతూ, "సమాజంలోని రెండు ప్రధాన రుగ్మతలైన మాదక ద్రవ్యాలు, బాల్య వివాహాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించడం చాలా అవసరం. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరం" అని తెలిపారు. విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేశారు

# వేసవి దృష్టిలో ఉంచుకొని రోగులకు వడదెబ్బ వార్డ్,నీటి వసతి,స్టీల్ కుర్చీలు,ఫ్యాన్లు ఏర్పాటు

**--ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ టి. ఉషారాణి**



**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ఆసుపత్రికి వస్తున్న గర్భిణీలు,ఇతర రోగులకు నిత్యం ఉపయోగపడే విధంగా ప్రత్యేకంగా తాగునీటి వసతిని,ఓ.పి.సమయంలో రోగులు కూర్చునటకు ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి.ఉషారాణి తెలిపారు. ప్రతిరోజు పెరుగుతున్న ఉష్ణోగ్రత దృష్ట్యా ఆసుపత్రికి వచ్చిన రోగులలకు మెరుగైన ఆరోగ్య సేవలతో పాటు వసతుల కల్పన కూడా నిర్వహిస్తున్నామని అన్నారు. వివిధ దూర ప్రాంతాల నుండి వస్తున్న గర్భిణీలు స్కానింగ్ ఇతర మూత్ర రక్త పరీక్షలకు చేయించుకొనుటకు గంటల పాటు ఆసుపత్రిలో ఉండాల్సి ఉంటుందని వారికి,ఇతర రోగులకు ఆసుపత్రిలో పలు వార్డులలో ప్రత్యేకంగా14నూతన స్టీల్ కుర్చీలు,20త్రాగునీరు డబ్బాలు,50ఫ్యాన్లు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.వడదెబ్బ దృష్టిలో ఉంచుకొని వేడిమికి తట్టు కోలేకపోతున్న అవుట్ పేషంట్ (ఓ.పి.)రోగులకు ఆసుపత్రి ఆవరణలో కూర్చునటకు ప్రత్యేకంగా వసతులు కల్పించినట్లు ఆమె తెలిపారు. వడదెబ్బ రోగులకు ప్రత్యేకంగా వార్డు ఏర్పాటు చేసి సిబ్బందిని ప్రత్యేకంగా ఉంచి 24 గంటలపాటు వడదెబ్బ రోగులను ఆరోగ్య సేవలతో పాటు,పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ సి.జె. వసంత్ కుమార్, రేసిడెంట్ మెడికల్ అధికారులు డాక్టర్ ప్రశాంత్ డాక్టర్ రోహిత్,ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల్లను నిర్మూలించాలి

**డీఎస్పీ శ్రీనివాసరావు**







**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వద్య**
మండల కేంద్రంలోని మైనంపల్లి గ్రామం వద్ద ఉన్న తెలంగాణ గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మరియు కేజీబీవీ దేవరకొండ నందు మహిళల హక్కులపై బాల్యవివాహాల నిర్మూలనపై మారకద్రవ్యాలపై సైబర్ క్రైమ్ నేరాలపై. మిషన్ వాత్సల్య పథకం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ డిఎస్పి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్మలనకు కృషి చేయాలని అదేవిధంగా విద్యార్థులు మంచిగా చదువుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలోఎంపీడీవో దానియేలు ఐసిడిఎస్ సీడీపీఓ చంద్రకళ గారు కేజీబీవీ ంశీ సావిత్రి మైనంపల్లి సర్పంచ్ రామ్ సింగ్ నాయక్ గారు బాలల హక్కుల రక్షణ కమిటీ సభ్యులు అంజలి.తేజస్విని. మెడికల్ సూపర్ వైజర్ సఫీయా బేగం సూపర్వైజర్లు విజయలక్ష్మి చిట్టెమ్మ,రాధ ఎపిఎం విజయలక్ష్మి ఏఎన్ఎంలు విజయ. స్వాతి అంగన్వాడీ టీచర్లు కమలమ్మ. బుజ్జి. లచ్చి. ప్రిన్సిపాల్ హరిప్రియ కళాశాల స్టాఫ్ పాల్గొన్నారు

# ఎంపీ మల్లు రవిని కలిసిన ఎర్రవల్లి భూ నిర్వాసితులు ... 148 రోజుల నిరాహార దీక్షలతో న్యాయం కోరుతున్న బాధితులు



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**
డిండి ఎత్తిపోతల ప్రాజెక్ట్ ప్రభావంతో ముంపు భయం వెంటాడుతున్న ఎర్రవల్లి గ్రామ భూ నిర్వాసితులు తమ ఆవేదనను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేందుకు మరోసారి ముందుకు వచ్చారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయంలో ఎంపీ మల్లు రవి గారిని కలిసి తమ సమస్యలను వినిపించారు. బాలాజీ సింగ్, మాజీ ఎంపీపీ సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ భేటీలో బాధితులు తమ గ్రామాలు డిండి ఎత్తిపోతల ప్రాజెక్ట్ వల్ల ముంపుకు గురి కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. గత 148 రోజులుగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తూ న్యాయం కోసం పోరాడుతున్నామని, ప్రభుత్వం తక్షణమే స్పందించి తమకు రక్షణ కల్పించాలని కోరారు. బాధితుల ఆవేదనను శ్రద్ధగా విన్న ఎంపీ మల్లు రవి గారు, సమస్య తీవ్రతను అర్థం చేసుకుని తక్షణ చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ అంశాన్ని వెంటనే రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు పెద్దయ్య గౌడ్, ప్రకాశ్, నాగయ్య నాయక్, అల్వాల శేఖర్, సుగూరి మహేష్ తదితరులు పాల్గొని తమ గోడును వివరించారు. సమస్య పరిష్కారంపై స్పష్టమైన హామీ రావడంతో బాధితులు కొంత ఊరట వ్యక్తం చేశారు. డిండి ప్రాజెక్ట్ నేపథ్యంలో ఎర్రవల్లి గ్రామాల భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొన్న వేళ, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని బాధితులు ఆకాంక్షిస్తున్నారు.

# సమస్యలతో యుద్ధం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు .

**- లెనిన్ నగర్‌కు ఊరట, డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం**



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**
గత దశాబ్దంగా సమస్యలతో సతమతమవుతున్న లెనిన్ నగర్ బస్తీకి చివరకు ఉపశమనం లభిస్తోంది. ప్రాంతీయ ప్రజల ఇబ్బందులను గుర్తించిన కాంగ్రెస్ నాయకులు ముందుకు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం స్థానికుల్లో కొత్త ఆశలను నింపుతోంది. లెనిన్ నగర్‌లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని, మురుగునీరు రోడ్లపైకి పొంగిపొర్లుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కట్ట మై సమ్మ టెంపుల్ ఎదుట ఉన్న డ్రైనేజ్ అవుట్‌లెట్ వద్ద మంచినీటి పైప్‌లైన్ అడ్డుగా ఉండటంతో సమస్య మరింత తీవ్రమైంది. ఈ సమస్యను గమనించిన టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు గోపాల్ రెడ్డి వెంటనే స్పందించారు. ప్రాంత ప్రజలకు అండగా నిలిచిన కేఎల్ఆర్ కిచన్న గారి లక్ష్మారెడ్డి సహకారంతో, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ అత్యవసర పనుల కింద డ్రైనేజ్ మరమ్మత్తు పనులను ప్రారంభించారు. రెండు నెలల వ్యవధిలోనే పనులు దాదాపు పూర్తయ్యాయని, మిగిలిన పనులు మరో 20 రోజుల్లో పూర్తవుతాయని సామిడి గోపాల్ రెడ్డి తెలిపారు. డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో మురుగునీరు సాఫీగా ప్రవహిస్తుండటంతో బస్తీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. "ఏళ్ల తరబడి ఎదుర్కొన్న సమస్యకు ఇప్పుడు పరిష్కారం లభించడం ఎంతో సంతోషంగా ఉంది" అని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు జెటవత్ రవి నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధరవాత్ స్వామినాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదరి శ్రీనివాస్, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు నక్క బాలకృష్ణ, మండల్ యూత్ సెక్రటరీ వరికుప్పల శివ, గట్టు వీరన్న, పన్నాల సురేష్, గడియంల కృష్ణ, ఆలేటి నని తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో బాల్యవివాహాలను అంగన్వాడీలు అరికట్టాలి



**నాగర్ కర్నూల్ : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమాలు భాగంగా సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం లో మండల స్థాయి సమావేశం మంగళవారం నాడు పాత కలెక్టరేట్లోని ఐసిడిఎస్ భవనంలో జరిగింది. ముఖ్య అతిథులు రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ సురేష్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బాల్యవివాహాలను అడ్డుకోవటంలో అంగన్వాడి కార్యకర్తలు సిబ్బంది చురుగ్గా పనిచేయాలని అన్నారు. మండల రెవెన్యూ అధికారి సబితారాణి,ఉపతాసిల్దార్ కిరణ్ కుమార్,మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి హాజరై పలు సూచనలు చేశారు.నాగర్ కర్నూలు ఇన్చార్జి సిడిపిఓ శోభారాణి మాట్లాడుతూ అంగన్వాడిలో ప్రజా పాలన ప్రగతి నివేదికలో చేసిన కార్యక్రమాల గురించి,కిశోర బాలికలకు బాల్య వివాహాలు జరగకుండా,అంగన్వాడి టీచర్ల పరిధిలో వారికి సమావేశాలు పెట్టాలని,పిల్లల బరువులు ఎత్తులు గురించి వారి యొక్క ఆరోగ్య స్థాయి గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణవేణి బ్లాక్ కోఆర్డినేటర్ కృష్ణవేణి సఖి,హెల్ప్ లైన్,భరోసా మరియు అంగన్వాడీ టీచర్లు తల్లులు కిశోర బాలికలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఆశాకిరణం .. కల్వకుర్తిలో ఉచిత ఎస్ఐ, కానిస్టేబుల్ శిక్షణ కేంద్రం ప్రారంభం



**మహేశ్వరం భవిష్యత్ ప్రజాపాలన**
గ్రామీణ నిరుద్యోగ యువతలో కొత్త ఆశలు నింపే దిశగా కీలక అడుగు పడింది. ప్రతిభకు దిశానిర్దేశం చేస్తూ, అవకాశాలను గ్రామాలకే తీసుకువెళ్లాలన్న సంకల్పంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాల్గవ ఉచిత ఎస్ఐ, కానిస్టేబుల్ శిక్షణ కేంద్రాన్ని కల్వకుర్తి పట్టణంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ,"నేటి నిరుద్యోగ అభ్యర్థులను రేపటి అధికారులుగా చూడాలన్నదే నా సంకల్పం" అని స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రతిభకు కొదవలేదని, కానీ అవకాశాల లోటు ఉందని పేర్కొంటూ, ఆ లోటును భర్తీ చేయడానికే ఈ ఉచిత శిక్షణ కేంద్రాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో కోచింగ్ పొందలేని యువతకు ఇది పెద్ద అవకాశమని, పట్టుదల ఉన్న వారికి పరిస్థితులు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో ప్రతి మండల కేంద్రంలో ఇలాంటి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగం కేవలం ఒక నియామకం మాత్రమే కాకుండా కుటుంబ గౌరవం, సమాజంలో గుర్తింపు, సేవా బాధ్యత అని పేర్కొంటూ, గ్రామీణ యువత భవిష్యత్తు కోసం అవసరమైన అన్ని వసతులు అందిస్తూ అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ, గ్రామీణ యువతకు అందుబాటులో అవకాశాల వేదికలను సృష్టిస్తున్న సుంకిరెడ్డి గారి కృషి అభినందనీయమని కొనియాడారు. ఫీజులు కట్టలేక కలలు వదులుకునే పేద విద్యార్థులకు ఈ శిక్షణ కేంద్రాలు ఆశాకిరణాలుగా నిలుస్తున్నాయని, అవకాశాల లేమితో వెనకబడుతున్న యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నాయని పేర్కొన్నారు. ఈ కేంద్రం నుంచి భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో పోలీస్ అధికారులు రావాలని ఆకాంక్షించారు. శిక్షణ కేంద్రంలో చేరిన విద్యార్థులు మాట్లాడుతూ, తమలాంటి గ్రామీణ నిరుద్యోగులకు ఇది అరుదైన అవకాశం అని తెలిపారు. ఖరీదైన కోచింగ్ సెంటర్లకు వెళ్లలేని పరిస్థితుల్లో ఇలాంటి ఉచిత శిక్షణ అందించడం ఎంతో ఉపయుక్తమని పేర్కొంటూ, ఉద్యోగం సాధించి ఈ నమ్మకాన్ని నిలబెడతామని సుంకిరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసున్న గారు, జేఏసీ చైర్మన్ సదానందం గౌడ్, సీనియర్ పాత్రికేయులు ప్రహ్లాద్, పరిపూర్ణం, శ్రుతిలయ అకాడమీ చైర్మన్ చిత్తరంజన్ దాస్‌తో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రముఖులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామీణ యువతకు అవకాశాల తలుపులు తెరిచే ఈ కార్యక్రమం, భవిష్యత్తులో మరిన్ని విజయ కథలకు నాంది పలుకుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

## వనపర్తి జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన వనపర్తి అదనపు ఎస్పీ



**భవిష్యత్ ప్రజా పాలన ప్రతినిధి అవినాష్‌వనపర్తి, ఏప్రిల్ 28:** వనపర్తి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాజేష్ మీనా ఐపీఎస్ మంగళవారం రోజు నారాయణపేట్ జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ డా. వినీత్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అదనపు ఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమర్థవంతమైన సేవలను అందించాలని సూచించారు శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో పనిచేసి ప్రజల సమస్యల పరిష్కారంలో సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని ఆయన అన్నారు.

# రైతుల సంక్షేమం కోసం కలెక్టర్ కు విజ్ఞప్తి:ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేగవంతం చేయాలి

**- డిటీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి**



**భవిష్యత్ ప్రజాపాలన ఏప్రిల్ 28పాలకుర్తి:** పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల్లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రక్రియ పనులను వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన పూర్తి చేయాలని వారు కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను,ఝూన్సీ రెడ్డి కోరారు. రైతులు ఇబ్బందులు పడకుండా సకాలంలో కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు..అలాగే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రభుత్వ పథకాలు ప్రతి రైతుకు అందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు..





# కమ్మెట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల జాతర వైభవంగా నిర్వహణ

**- సర్పంచ్ శశిధర్ గౌడ్ పాల్గొనగా భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన గ్రామ ప్రజలు**







**కమ్మెట ఏప్రిల్ 28 భవిష్యత్ ప్రజా పాలన ప్రతినిధి / చేవెళ్ల నియోజకవర్గం :-** కమ్మెట గ్రామంలోని గౌడ సంఘం, గ్రామ ప్రజల సహకారంతో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో వార్షిక బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. భక్తి, సంప్రదాయం, సంస్కృతి ప్రతిబింబించేలా జరిగిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. పోతురాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలు, సాంప్రదాయ ఊరేగింపులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యువకులు ఉత్సాహంగా పాల్గొని జాతరను విజయవంతం చేశారు.అమ్మవారి ఆశీస్సులు పొందేందుకు గ్రామ పెద్దలు, ప్రతి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను భక్తి భావంతో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శశిధర్ గౌడ్ పాల్గొని గ్రామ సంప్రదాయాలను కాపాడే ఇలాంటి ఉత్సవాలు ఐక్యతకు నిదర్శనమని పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**భవిష్యత్ ప్రజాపాలన ఏప్రిల్ 28 పాలకుర్తి:** పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన పొన్నాల చంద్రకళ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి భరోసా కల్పించారు. అనంతరం గ్రామ బిఆర్ఎస్ పార్టీ 9వ వార్డు సభ్యులు జలగం మమత –నరేష్ తండ్రి జలగం యాదగిరి ఆరోగ్యంతో మరణించగా భౌతికాయానికి పూలమాలవేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కురి శ్రీనివాసరావు, బి ఆర్ ఎస్ నాయకులు కమ్మగానీ నాగన్న గౌడ్, కడుదుల కర్ణాకర్ రెడ్డి, ఎడవేల్లి కృష్ణ ,ఎడవల్లి యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్సీసీ ప్రమాద బాధిత కార్మికులకు భరోసా

**- ఆసుపత్రిలో పరామర్శించిన మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్యే కాలే యాదయ్య -- మెరుగైన వైద్యం, పరిహారం అందించాలని ఆదేశాలు**







**శంకర్‌పల్లి, ఏప్రిల్ 28 భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి చేవెళ్ల నియోజకవర్గం :-** శంకర్‌పల్లి పట్టణంలోని లలిత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను రాష్ట్ర మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి గారితో కలిసి చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య గారు పరామర్శించారు. నిన్న దోబిపేట్‌లోని ఎన్సీసీ సంస్థలో జరిగిన ప్రమాదంలో గాయపడిన కార్మికుల ఆరోగ్య పరిస్థితిని వారు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు. బాధితులు త్వరగా కోలుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.బాధిత కుటుంబాలకు ప్రభుత్వం, సంస్థ తరపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు, ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.గాయపడిన ప్రతి కార్మికుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, తగిన పరిహారం అందేలా సంస్థ యాజమాన్యంతో చర్చిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు జూలకంటి పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

# దుర్గమ్మ సన్నిధిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి

**- ప్రజలను చల్లగా చూడు తల్లి, ప్రత్యేక పూజలు చేసిన దయన్న**



**భవిష్యత్ ప్రజాపాలన ఏప్రిల్ 28 పాలకుర్తి:** పాలకుర్తి మండలం కేంద్రంలోని గుడికుంట తండా గ్రామంలో దుర్గమ్మ పండగ ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నమాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి వెంట మండల,గ్రామ నాయకులు, యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు తదితరులు ఉన్నారు

# కొండమల్లేపల్లి మండలంలో పోలీసుల దాడులు - భారీగా నాటుసారా పట్టివేత







**దేవరకొండ, భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి తిరుపతి వడ్త్య** నల్లగొండ జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు దేవరకొండ ఎక్సైజ్ పోలీసులు మంగళవారం భారీ దాడులు నిర్వహించారు. హైదరాబాద్ ఎస్టిఎఫ్ నల్లగొండ . ఏసి ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలతో కలిసి కొండమల్లేపల్లి మండల పరిధిలోని అంబోత్ తండా, మేఘ్యా తండా, పన్ని తండా గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు.

ఈ దాడుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన, విక్రయిస్తున్న నాటుసారాపై ఉక్కుపాదం మోపారు. మొత్తం 5 కేసులు నమోదు చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.

స్వాధీన వివరాలు:

- నమోదైన కేసులు: 05
- అరెస్టు చేసిన వ్యక్తులు: 02
- స్వాధీనం చేసుకున్న ఐడియల్: 10 లీటర్లు
- ధ్వంసం చేసిన బెల్లం ఊట: 600 లీటర్లు

ఈ సందర్భంగా దేవరకొండ ఎస్హెచ్ఓ మాట్లాడుతూ, నాటుసారా తయారీ, విక్రయాలపై నిఘా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు అక్రమ మద్యం జోలికి వెళ్లవద్దని, అలాంటి సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలని సూచించారు

# పాలకుర్తి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు జలగం మమత - నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**భవిష్యత్ ప్రజాపాలన ఏప్రిల్ 28 పాలకుర్తి:** పాలకుర్తి మండలం పాలకుర్తి గ్రామానికి చెందిన పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు జలగం మమత – నరేష్ గారి తండ్రి జలగం యాదగిరి గారు మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు భౌతికాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు కామారపు సునీల్, వార్డు సభ్యులు సలేంద్ర కళ్యాణి – సందీప్, ఎడవెల్లి సొమ్మల్లయ్య, చిట్యాల సంపత్, గాయాల సాలయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి దండయా, సెక్రెటరీ యాకయ్య, శ్యామల శివ, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుంది

- సమాజంలో డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి
- అనవసర ఆకర్షణలకు లోనైతే బాలికల భవిష్యత్తు అంధకారం.
- ఎస్ఐ తాజుద్దీన్







**గోవిందరావుపేట (ప్రప్రా), ఏప్రిల్ 28 :** డ్రగ్స్ వినియోగం యువత బంగారు భవిష్యత్తును నాశనం చేస్తుందని, సమాజంలో డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎస్ ఐ తాజుద్దీన్ పిలుపునిచ్చారు.
ములుగు జిల్లా ఎస్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ రవీందర్ సూచనల మేరకు.పసర సిఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్ ఐ తాజుద్దీన్ పోలీస్ శాఖ మరియు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సంయుక్తంగాప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా గోవిందరావుపేట మండలంలోని రంగాపురం గ్రామంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాకారుల ద్వారా నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తూ గ్రామస్తులకు అవగాహన కల్పించారు.
బాలల భద్రత, సంరక్షణ మరియు డ్రగ్స్ నిర్మూలన వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధికారులు అధ్యక్షత వహించి, కార్యక్రమ లక్ష్యాలను వివరించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ తాజుద్దీన్. మరియు ఐసిడిఎస్ సిడిపిఓ విజయ మాట్లాడుతూ, “బాలికలు అనవసరమైన ఆకర్షణలకు లోనైతే వారి అందమైన భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉంది” అని హెచ్చరించారు. యువతలో సరైన అవగాహన, నైతిక విలువలు పెంపొందించడం సమాజ అభివృద్ధికి అత్యంత అవసరమని తెలిపారు.కిశోర బాలికలు తమ ఆరోగ్యం, భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల్య ఆహారం, శుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని వివరించారు. చిన్న వయస్సులో కలిగే ప్రేమ, ఆకర్షణ వంటి భావోద్వేగాలను అర్థం చేసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో మొబైల్ వినియోగంపై నియంత్రణ అవసరమని, అనుమానాస్పద వ్యక్తులతో ఆన్లైన్‌లో సంబంధాలు పెట్టుకోవద్దని హెచ్చరించారు.అలాగే బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, అవి బాలికల భవిష్యత్తును దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టాల గురించి వివరించి, ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.
డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, సమాజంలో డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.చివరగా, 18 సంవత్సరాల లోపు బాలబాలికలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నంబర్లు 1098 / 112 కు కాల్ చేయాలని సూచించారు“ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమ్మక్క, ఉప సర్పంచ్ శ్రీను, ఐసిడిఎస్ సీడీపీవో విజయ, సోషల్ వర్కర్ జ్యోతి, డీసీపీఓ ఓంకార్, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు, గ్రామ పెద్దలు, కౌన్సిలర్ సంధ్య
పోలీసు సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, యువత గ్రామస్తులు గ్రామ పెద్దలు
తదితరులు పాల్గొన్నారు.

# శేక్‌పేట్-నార్సింగి 100 ఫీట్ రోడ్: కాగితాలపై వాగ్దానాలు, నేలపై నిశ్శబ్దం!




ఏళ్ల తరబడి అధికారుల నుంచి “త్వరలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తవుతాయి అనే మాట తప్ప... వాస్తవ ప్రగతి మాత్రం కనిపించడం లేదు. షైక్పేట్- మణికొండ-నార్సింగి మార్గం రోజ వాహనాలతో ట్రాఫిక్ సమస్య ప్రయాణికులకు నరకంగా మారిపోయింది. ఇక్కడ ఇది ఒక పీక్ అవర్ సమస్య కాదు--- తరుచూ గంటల గంటలు నిలిచిపోయే ట్రాఫిక్‌తో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.ఇది నిజంగా అధికారుల నిర్లక్ష్య వైఫల్యం. ఉద్యోగులు తమ ఆఫీసులకు సమయానికి చేరలేరు, చిన్న పిల్లలు పాఠశాలలకు సరిగ్గా వెళ్లలేరు, అత్యవసర సేవలు కూడా అడ్డుకుపోతున్నాయి. దానికి తోడు కూరగాయల సంతలతో రోజు విడిచి రోజు ట్రాఫిక్ సమస్యలు. ఇది ప్రజల భద్రతకు ప్రభావం చూపుతోంది.ప్రభుత్వం నిలకడగా సమాధానం ఇవ్వాలి. 100 ఫీట్ రోడ్ ప్రాజెక్ట్ వాస్తవంగా ఉన్నదా లేదా కేవలం పేపర్‌లపై ఉన్నదా?ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం అనేది నిర్లక్ష్యం. పెద్ద ప్రాజెక్టులకు నిధులు ఉంటే, నిజంగా ప్రజల అవసరమైన ఈ కీలక రోడ్డుకు ఎందుకు నిధులు సమకూరడం లేదు? ఒకవేళ నిధులు సమకూరితే పనులు ఎందుకు ప్రారంభించరు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పుడు అధికారులకు హెచ్చరిక గా సంకేతం . ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకునే అవకాశం లేకపోలేదు. ఈ సమస్యను వెంటనే పట్టించుకోకుంటే తర్వాత పెద్ద ప్రజా ఉద్యమంగా మారే అవకాశాలు లేకపోలేవు. అధికారులు ఇకనైనా ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకుని 100 ఫీట్ రోడ్ నిర్మాణ పనులను మొదలు పెడితే ప్రజలు హర్షిస్తారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఝాన్సీరెడ్డి..



**భవిష్యత్ ప్రజాపాలన ఏప్రిల్ 28 పాలకుర్తి:**
పాలకుర్తి మండలం,పెద్ద తండా (కె)లో బానోత్ కాంతి రాందన్ నూతన గృహప్రవేశం వేడుక ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమండ్ల ఝాన్సీరెడ్డి నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపి వారికి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ఇంటిలో ఆనందం,ఐశ్వర్యం నిండాలని ఆకాంక్షించారు.ఈ బ్లాక్, మండల అధ్యక్షులు రాపాక సత్య నారాయణ,గిరగాని కుమారస్వామి,ఏఎంసి చైర్మన్ మంజుల నాయక్,ప్రజా ప్రతినిధులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇంధన సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి” జిల్లా కలెక్టర్ అంకిత్




**భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో పెట్రోల్, డీజిల్ వంటి ఇంధన సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన జిల్లావ్యాప్తంగా ఇంధన సరఫరా, ధాన్యం కొనుగోలు, ఎస్ఐఆర్ మ్యాపింగ్ అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడా ఇంధన కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వ్యవసాయ కార్యకలాపాలు కొనసాగుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన ఇంధనం అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. తహసీల్దారులు క్షేత్రస్థాయిలో పెట్రోల్ బంకులను సందర్శిస్తూ స్టాక్, ఇండెంట్ వివరాలను నిరంతరం పర్యవేక్షించాలని, ఏవైనా లోపాలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పరిష్కరించాలని ఆదేశించారు.
పెట్రోల్,డీజిల్ బ్లాక్ మార్కెట్ విక్రయాలను అరికట్టాలని, ఎవరైనా బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు చేపడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ధాన్యం కొనుగోలు ప్రక్రియపై కూడా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు . మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు తమ పరిధిలోని కొనుగోలు కేంద్రాలను క్రమం తప్పకుండా పరిశీలిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ధాన్యం సేకరణలో పారదర్శకత పాటిస్తూ తేమ శాతం, బరువు కొలతలు వంటి అంశాల్లో నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు.
ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష నిర్వహిస్తూ మండలాల వారీగా పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని, సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో డేటా ఖచ్చితత్వం, సమగ్రతను నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలను సమర్థవంతంగా అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# భారతదేశ యువకుడిగా దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలనే సంకల్పంతో - బి మోతి కుమార్

**ఖమ్మం :** వి ఎం బంజర పెనుబల్లి మండలం, ఖమ్మం జిల్లా ప్రారంభించిన మౌంట్ ఎవరెస్ట్ బేస్ క్యాంప్ (5,364 మీటర్లు) ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేశాడు.ఇండియా నుంచి నేపాల్‌లోని ఖాట్మండు విమానాశ్రయం ద్వారా లుక్ల వరకు చేరుకుని, అక్కడి నుంచి తీవ్ర చలి, ఆక్సిజన్ కొరత, ప్రమాదకరమైన పర్వత మార్గాల్లో ఎదురైన ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ మొత్తం 53 కిలోమీటర్ల ట్రెక్కింగ్‌ను 26 గంటల 9 నిమిషాల 47 సెకండ్లలో పూర్తి చేయడం జరిగింది.ఈ ప్రయాణంలో తన ప్రధాన లక్ష్యం ---
భారత జాతీయ పతాకాన్ని ఎవరెస్ట్ బేస్ క్యాంప్ వద్ద గర్వంగా ఎగురవేసి దేశ గౌరవాన్ని నిలబెట్టడం. సాధారణ కుటుంబం నుంచి వచ్చి, ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ఈ స్థాయికి చేరుకోవడం తనకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు . ఈ విజయం తన వ్యక్తిగత సాధన మాత్రమే కాదు, దేశ యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని నమ్ముతున్నారు.
త్వరలోనే ప్రపంచంలోనే అత్యున్నత శిఖరమైన మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించి భారత త్రివర్ణ పతాకాన్ని మరింత ఎత్తులో ఎగురవేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.
ఈ స్థాయికి తీసుకువచ్చిన తన కుటుంబ సభ్యులు, స్నేహితులు, మార్గదర్శకులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు.జై హింద్ బి. మోతి కుమార్వి.ఎం. బంజర, పెనుబల్లి మండలం, ఖమ్మం జిల్లా

# ఇలాగైతే కంపెనీలు మూసేయాల్సిందే: విమానయాన సంస్థల ఆందోళన



విమాన ఇంధనం ధరలు విపరీతంగా పెరగడం వల్ల భారత విమానయాన సంస్థలు నిర్వహణా భారంతో కుదేలవుతున్నాయి. ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూస్తున్నాయి. కేంద్రం ఆదుకోకుంటే కంపెనీలు మూసివేయడమో, ఆపరేషన్లు నిలిపివేయడమో మినహా మరో మార్గం లేదని అంటున్నాయి. ఎయిర్ ఇండియా, ఇండిగో, స్పైస్‌జెట్ వంటి ప్రధాన విమానాయాన సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఈమేరకు సివిల్ ఏవియేషన్ కార్యదర్శికి తాజాగా లేఖ రాసింది. ఎయిర్‌లైన్స్ ఆపరేషన్లు కొనసాగి ంచాలంటే కేంద్రం తక్షణ ఉపశమన చర్యలు చేపట్టాలని కోరింది.అసాధారణ రీతిలో పెరిగిపోతున్న జెట్ ఇంధనం ధరలతో దేశీయ, అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్ ఆపరేషన్లు అసాధ్యంగా, అస్థిరంగా మారుతున్నాయని ఎఫ్ఐఏ ఆందోళన వ్యక్తం చేసింది. భారత విమానయాన సంస్థలు తీవ్రమైన ఆర్థిక ఒత్తిళ్లకు గురువుతున్నాయని తెలిపింది. తక్షణం ప్రభుత్వం సాయం అందకుంటే కంపె నీలు మూతపడడటం కానీ, ఆపరేషన్లు నిలిపి వేయడం కానీ అనివార్యం కావచ్చని పేర్కొ ంది .రెండు నెలలుగా ఇరాన్ యుద్ధం కొనసా గుతుండటంతో క్రూడాయిల్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీంతో ఏటీఎఫ్‌తో సహా పెట్రోలియం ఉత్పత్తుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. విమానాల విడిభాగాలు, లీజు చెల్లింపులు ఖరీదైనవిగా మారుతున్నాయి. టిక్కెట్ ధరలపై తీవ్రమైన పోటీ కారణంగా లాభాలు కూడా తగ్గుతున్నాయని విమానయాన సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా ఇంధనం ధరల్లో పెరుగుదల ఎయిర్‌లైన్ నెట్‌వర్క్‌ను దెబ్బతీసి, నిర్వహణ తలకుమించిన భారమవుతోందని చెబుతున్నాయి. ‘ఎయిర్‌లైన్ ఆపరేషన్లు కొనసాగాలన్నా, సంస్థలు మనుగడ సాగించాలన్నా, ప్రస్తుత పరిస్థితి నుంచి గట్టెక్కాలన్నా ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకోవాలి. అర్థవంతమైన ఆర్థిక సాయం ప్రకటించాలి’ అని సివిల్ ఏవియేషన్ సెక్రటరీకి రాసిన లేఖలో ఎఫ్ఐఏ కోరింది.

# గుర్వాయగూడెం శివార్లలో పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల మెరుపుదాడి

**ఉమ్మడి ఖమ్మం :** 10 మంది అరెస్ట్,09 మంది పరారీ రూ.42460/- నగదు స్వాధీనం . భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలోని గుర్వాయగూడెం శివార్లలో అక్రమంగా నడుస్తున్న పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మెరుపుదాడి చేశారు.
విశ్వసనీయ సమాచారం మేరకు చంద్రుగొండ పోలీసు స్టేషన్ పరిధిలోని గుర్వాయగూడెం అటవీ ప్రాంతంలో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు అకస్మాత్తుగా దాడి చేయగా, అక్కడ పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకోగా,09 మంది పారిపోయినట్లు ఇన్స్పెక్టర్ రమాకాంత్ తెలిపారు.ఈ దాడిలో రూ.42460/- ల రూపాయల నగదుతో పాటు 09 సెల్ఫోన్లను,07 బైకులను స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వారిని చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేపట్టారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో అక్రమ కార్యకలాపాలపై పోలీసులు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ తెలిపారు. అక్ర మాలకు అడ్డుకట్ట వేయడంలో పోలీసుల చొరవను స్థానికులు అభినందించారు.చంద్రుగొండ పోలీసులు పేకాటలో పట్టుబడిన నిందితులపై కేసు నమోదు చేసారు.

# రోజ్‌మేరీ వల్ల ఉపయోగాలెన్నో - బొద్దింకలు పారిపోతాయుట!



వంటలకు కమ్మని సువాసన, అమోఘమైన రుచిని అందించే ఆకుకూరలనగానే పుదీనా, కొత్తిమీర, మెంతి ఇవే గుర్తొస్తాయి. అయితే, రోజ్?మేరీలో కూడా ఈ గుణాలన్నీ ఉన్నాయంటున్నారు నిపుణులు. అందుకే, కొంతమంది ఈ మొక్క ఆకుల్ని కొత్తిమీరకు బదులుగా వాడుతుంటారని తెలియజేస్తున్నారు. అందుకే, ఇది కిచెన్ గార్డెన్?లోనూ ఓ భాగమైందట. అయితే, ఇలా వంటకాలకు రుచిని అందించడమే కాదు, దీనివల్ల ఇంట్లో, పెరట్లో బోలెడన్ని ఉపయోగాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!చీడపీడల నివారణ : బాల్కనీ, పెరట్లో పెంచే కాయగూర మొక్కలకు చీడపీడల బెడద ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యను దూరం చేసుకోవాలంటే ఈ మొక్కలకు దగ్గర్లో రోజ్‌మేరీ మొక్కని నాటాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఎందుకంటే, ఈ మొక్క వాసన మనకు పరిమళ భరితంగా అనిపిస్తుందట. కానీ, చీడపీడలకు కారణమయ్యే క్రిములు, పురుగులు ఈ వాసనను భరించలేవని అంటు న్నారు. అందుకే, కాయగూరల మొక్కలకు దగ్గర్లో అక్కడక్కడా వీటిని నాటడం వల్ల మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు.

వార్డ్‌రోబ్ మూలల్లో : వార్డ్?రోబ్స్?లో చేరిన సిల్వర్ ఫిష్ వంటి చిన్నచిన్న పురుగులను తరిమికొట్టడంలోనూ రోజ్?మేరీ చక్కగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందుకోసం ఎండిపోయిన రోజ్‌మేరీ ఆకుల్ని వార్డ్?రోబ్ మూలల్లో ఉంచడం మేలని సూచిస్తున్నారు.తేనెతో నిగని గలాడే చర్మం - తాజాదనంతో పాటు మొటిమలు, మచ్చలు మాయం?క్రిమి సంహారిణిగా : రోజ్?మేరీలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు అధికంగా ఉంటాయి. కొద్దిగా వైట్? వినెగర్?లో కొన్ని నిమ్మతొక్కలు, కొన్ని రోజ్?మేరీ ఆకుల్ని వేసి కాసేపు మరిగించాలి. ఈ మిశ్రమాన్ని చల్లారాక స్ప్రే బాటిల్?లో పోసుకోవాలని చెబుతున్నారు. ఇది సహజసిద్ధమైన క్రిమి సంహారిణిగా పనిచేస్తుందని పేర్కొంటున్నారు. దీంతో ఆయా ఉపరితలాల్ని శుభ్రం చేసుకోవచ్చని తెలియజేస్తున్నారు. కావాలంటే సువాసన కోసం ఇందులో కొన్ని చుక్కల ఏదైనా అత్యవసర నూనె కూడా కలుపుకోవచ్చని వివరిస్తున్నారు.

బొద్దింకలు పారిపోతాయి : చాలామంది ఇళ్లలో బొద్దింకల బెడద ఎక్కువగా ఉంటుంది. దీని నుంచి విముక్తి పొందాలంటే ఎండబెట్టిన రోజ్?మేరీ ఆకుల్ని ఇంట్లో అక్కడక్కడా ఉంచాలంటున్నారు. దీనివల్ల మంచి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు.

అలంకరణ కోసం : పండగలు, ప్రత్యేక సందర్భాల్లో ఇంటి అలంకరణ కోసం కూడా రోజ్?మేరీ ఆకుల్ని ఉపయోగించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పూలతో కలిపి ఇంటి గుమ్మాలు, పూజా మండపాన్ని డెకరేట్ చేసుకోవచ్చని అంటున్నారు.ఇల్లంతా పరిమళ భరితంగా : నీళ్లు, నిమ్మరసం, రోజ్?మేరీ ఆకులు.. ఈ మూడింటినీ కొద్ది మోతాదుల్లో తీసుకొని కాసేపు సందర్భాల్లో ఇంటి అలంకరణ కోసం కూడా మరిగించుకోవాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వెలువడే వాయువుల వల్ల ఇల్లంతా పరిమళ భరితంగా మారుతుందని చెబుతున్నారు. ఇలా ఇంటిని సువాసన భరితం చేయడంలోనూ రోజ్?మేరీ కీలక పాత్ర పోషిస్తుందని వివరిస్తున్నారు.

పర్యావరణ హితంగా : రోజ్?మేరీ ఆకుల్ని ఎండబెట్టి పొడిచేసి రూపొందించే హెర్బల్ శాషేలు, ఎండిన ఆకులు నింపిన గాజు జార్స్ మొదలైన వాటిని బహుమతులుగా కూడా అందించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రయత్నం పర్యావరణ హితంగానూ ఉంటుందని అంటున్నారు.

# వేసవిలో స్వామికి చల్లని సేవ- గోవిందరాజస్వామి బుగ్గోత్సవాల వెనుక అసలు రహస్యం!

దాదాపు వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన శ్రీ గోవిందరాజస్వామి ఆలయం తిరుపతి నగరం ఏర్పడక ముందు నుంచే ఉన్నట్లు ఆలయ చరిత్ర చెబుతోంది. ప్రతి సంవత్సరం వైశాఖ మాసంలో వేసవి తాపం నుంచి స్వామికి ఉపశమనం కలిగించేందుకు ఆలయంలో బుగ్గోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ! ఈ ఏడాది ఏప్రిల్ 28 నుంచి మూడు రోజులపాటు తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో బుగ్గోత్సవాలు జరగనున్న నేపథ్యంలో అసలు బుగ్గోత్సవాలు అంటే ఏమిటి? వాటిని ఎలా నిర్వహిస్తారు? గోవిందరాజ స్వామి ఆలయ వి ఏమిటి? అనే అంశాలు ఈ కథనంలో చూద్దాం.



**ఎవరీ గోవిందరాజస్వామి?**

వేంకటాచల మహత్యంలో వివరించిన ప్రకారం గోవిందరాజ స్వామి తిరుమల శ్రీనివాసునికి అన్నగా భావిస్తారు. కొండమీద వడ్డి కాసులు కొలవడంలో అలిసిపోయి ఇక్కడ విశ్రాంతి తీసుకుంటున్నారని చెబుతారు. అందుకు నిదర్శనంగా స్వామివారు ధాన్యాన్ని కొలిచే కుంచాన్ని తన తల క్రింద పెట్టుకుని శయన ముద్రలో దర్శనమిస్తాడు. గోవిందరాజ స్వామి ఆలయాలు ఏడాదికోసారి జరిగే బుగ్గోత్సవాలు స్వామివారికి జరిగే విశేష ఉత్సవాల్లో ప్రధానమైనవి. ఆ విశేషాలు ఇప్పుడు చూద్దాం.

**బుగ్గోత్సవాలు ఎప్పటి నుంచి?**

ప్రతి సంవత్సరం తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో వైశాఖ శుద్ధ ద్వాదశి నుంచి చతుర్దశి వరకు మూడు రోజుల పాటు బుగ్గోత్సవాలు జరుపుతారు. ఈ ఏడాది ఏప్రిల్ 28 నుంచి 30 వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా బుగ్గోత్సవాలు అంటే ఏమిటో తెలుసుకుందాం.

**బుగ్గోత్సవాలు అంటే?**

తిరుపతిలోని చారిత్రాత్మక శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో బుగ్గోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఇది స్వామివారికి జరిగే విశేష ఉత్సవాల్లో ఒకటి. 2026 ఏప్రిల్ 28 నుంచి 30వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ బుగ్గోత్సవాలు జరగనున్నాయి. శ్రీ గోవిందరాజ స్వామికి, ఉభయ దేవేరులకు వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించడానికి ఉద్దేశించి చేపట్టిన ఈ ప్రత్యేక ఉత్సవాలు ఆలయ మహాద్వారానికి ఎదురుగా ఉన్న బుగ్గ పుష్కరిణి వద్ద జరుగుతాయి. గోవిందరాజస్వామి ఆలయ పుష్కరిణికి 'బుగ్గ' అని పేరు. పూర్వం నీటి చెలమలను, నీటి గుంతలను, నీటి బుగ్గలు అని వ్యవహరించే వారు. గోవిందరాజస్వామి పవిత్ర ఎఅయిన 'బుగ్గ' వద్ద జరిగే ఉత్సవాలు కాబట్టి ఈ ఉత్సవాలకు బుగ్గోత్సవాలని పేరు వచ్చింది.

**బుగ్గోత్సవాలు ఎలా నిర్వహిస్తారు?**

తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో బుగ్గ పుష్కరిణి వద్ద మూడు రోజుల పాటు జరిగే ఈ పవిత్ర ఉత్సవాల్లో ప్రతిరోజూ మధ్యాహ్నం 2 గంటలకు ఆలయ మహా ద్వారానికి ఎదురుగా ఉన్న బుగ్గ పుష్కరిణి వద్దకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి వారిని వేంచేపు చేస్తారు. అనంతరం పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

**విశేష సేవలు**

రోజూ మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం, సమర్పణ, ఆస్థానం కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 నుంచి 6 గంటల వరకు ఉభయ నాంచారులతో కలిసి స్వామివారి ఉంజల్ సేవ నిర్వహిస్తారు. అనంతరం బుగ్గ పుష్కరిణి వద్ద భక్తులకు ఉభయ దేవేరులతో కొలువైన స్వామి వారి దర్శన భాగ్యం కల్పిస్తారు. తదనంతరం సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్ద ఆస్థానం కార్యక్రమం నిర్వహించనున్నారు.

**బుగ్గోత్సవం అంటే ఏమిటి?**

సాధారణంగా బుగ్గోత్సవం అంటే వసంత రుతువులో లేదా వేసవికాలంలో స్వామివారికి చలువ పందిళ్లలో, నీటి కొలనుల వద్ద జరిపే ఉత్సవం. ఈ ఉత్సవం స్వామివారికి వేడి నుంచి ఉపశమనం కలిగించడానికి, భక్తులకు కనువిందు చేయడానికి నిర్వహిస్తారు. ఈ సమయంలో ఆలయంలో ఇతర వాహన సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జరుగుతాయి. శ్రీ గోవిందరాజ స్వామి ఆలయంలో జరిగే ఈ బుగ్గోత్సవాలను తిలకించడం వలన సకల శుభాలు చేకూరుతాయని విశ్వాసం. ఈ వేసవిలో గోవిందరాజ స్వామి బుగ్గోత్సవాలను మనం కూడా వీక్షించి స్వామి అనుగ్రహానికి పాత్రులమవుదాం.

**ఓం శ్రీ గోవిందరాజ స్వామినే నమః!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.

# గ్రీన్ హైడ్రోజన్ రంగంలో రాబోయే ఐదేళ్లలో 6 లక్షల ఉద్యోగాలు - కోర్సులు ఇవే



ప్రత్యామ్నాయ ఇంధన వనరుల అన్వేషణ నూతన రంగాలనూ, సరికొత్త కెరియర్లను సైతం సృష్టిస్తోంది. అందులో గ్రీన్ హైడ్రోజన్(హరిత ఇంధనం) ఎనర్జీ ఒకటి. మరో ఐదేళ్లలో ఈ రంగంలో భారీ సంఖ్యంలో 6 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేస్తు న్నారు. కొన్ని బ్రాంచీల్లో ఇంజినీరింగ్, డిప్లొమా, ఐటీఐ చదువు పూర్తి చేసిన అభ్యర్థులు ఇందులో రాణించగలిగే అవకాశం ఉంది.ఎలాంటి ఉద్యోగాలు : భారత దేశంలో ఇప్పటికీ కూడా హైడ్రోజన్ ఎనర్జీ రంగం ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. అందువల్ల పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డీ)కి చాలా అద్భుతమైన అవకాశాలున్నాయి. టెక్నాలజీ కోర్సులతో పాటు రిసెర్చ్‌పై ఆసక్తి ఉన్న యువతను ఈ రంగం లోని సంస్థలు ప్రోత్సహిస్తున్నాయి. హైడ్రోజన్ ఎనర్జీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాలు మాత్రం ఉత్పత్తి చేయడానికి అధిక వ్యయం. అందువల్ల దీన్ని వినియోగించడానికి చాలా మంది వెనకాడుతున్నారు. పెద్ద సంస్థలు ఒక పక్క హైడ్రోజన్ ఎనర్జీని ప్రోడక్షన్ చేస్తున్నా ఉత్పత్తి వ్యయం తగ్గించేందుకు రకరకాల పరిశోధనలపై దృష్టి పెట్టాయి. ఎలక్ట్రాలసిస్ ప్రక్రియను సులభతరం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. ఈ తరహా పరిశోధనలపై ఆసక్తి ఉన్నవారు ఇందులో ఉన్నత స్థాయిలో రాణించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.ఇంజినీరింగ్, టెక్నికల్ విద్యార్హతలు ఉన్నవారు హైడ్రోజన్ ప్రొడక్షన్ ఇంజినీర్లు, సేఫ్టీ ఇంజినీర్, ప్రాజెక్ట్ మేనేజర్, రెన్యువబుల్ ఎనర్జీ కన్సల్టెంట్స్, ఎలక్ట్రోలైజర్ స్పెషలిస్ట్, ప్రాసెస్ ఇంజినీర్, బిజినెస్ డెవలప్‌మెంట్ స్పెషలిస్టుగా స్థిరపడొచ్చు. ఉత్పత్తి పరంగా కార్యకలాపాల్లో నిర్వహణ సిబ్బంది, రవాణా ఏర్పాట్ల పర్యవేక్షణకు పెద్ద సంఖ్యలో మ్యాన్?పవర్? అవసరం పడనుంది.

ఏ కోర్సులు చేస్తే మేలు? : కెమికల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగ్‌లో సబ్జెక్టు పరంగా బలంగా ఉన్నవారికి వేర్వేరు డిపార్ట్?మెంట్‌లలో అవకాశం కల్పిస్తున్నారు. ప్రాథమికంగా ఈ బ్రాంచీల్లో ఇంజినీరింగ్ చేసి హైడ్రోజన్ ఎనర్జీ రంగంలోకి ప్రవేశించేందుకు అదనపు అర్హతలను కూడా కావాలనుకుంటున్న వారికి సర్టిఫికెట్, పీజీ డిప్లొమా కోర్సులు వివిధ ప్లాట్‌ఫాంలలో అందుబాటులో ఉన్నాయి.ఐఐటీ ముంబయి : హైడ్రోజన్ ఎనర్జీలో కీలకమైన ఉత్పత్తి, రవాణా, భద్రత, నిల్వ, అనే నాలుగు విభాగాలపై అవగాహన కల్పించేలా నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ టెక్నాలజీ ఎన్‌హ్యాన్స్‌మెంట్ లెర్నింగ్ (ఎన్‌పీటీఈఎల్) ఆధ్వర్యంలో స్వయం వేదికగా ఐఐటీ ముంబయి సంస్థ ఆన్‌లైన్ కోర్సును తెచ్చింది మరికొన్ని ఐఐటీల్లోనూ ఈ తరహా కోర్సులు చేసే అవకాశం ఉంది.

ఐఐటీ చెన్నై : పెట్రోలియం ఇంజినీరింగ్ అండ్ హైడ్రోజన్ ఎనర్జీలో పీజీ డిప్లొమా కోర్సును ఐఐటీ చెన్నై అందిస్తోంది.కావాల్సిన నైపుణ్యాలు : గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ రంగంలో మంచి అవకాశాలను అందుకోవాలంటే ఎలక్ట్రాలసిస్ ప్రక్రియ సహా కెమికల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో ఏదైనా ఒకదానిలో మంచి పట్టు ఉండాలి. దీనితో పాటు సాలిడ్ ఆక్సైడ్ ఎలక్ట్రోలైజర్ సెల్ టెక్నాలజీ, ప్రోటాన్ ఎక్స్ఛేంజ్ మెంబరెన్స్, ఆల్కలైన్ నేర్చుకోవాలి.

హైడ్రోజన్ కంప్రెషన్, నిల్వ, రవాణా,హైడ్రోజన్ ఎనర్జీని ప్రోడక్షన్ చేస్తున్నా ఉత్పత్తి వ్యయం తగ్గించేందుకు రకరకాల పరిశోధనలపై దృష్టి పెట్టాయి. ఎలక్ట్రాలసిస్ ప్రక్రియను సులభతరం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. ఈ తరహా ఇంధన సెల్ టెక్నాలజీపై స్కిల్స్ కావాలి. హైడ్రోజన్ ప్లాంట్లు, పైప్ లైన్లు, రీఫ్యూయలింగ్ స్టేషన్లను డిజైనింగ్ చేయగల కెపాసిటీ పెంచుకోవాలి.

హైడ్రోజన్ లీకేజీని నివారించేందుకు మెటీరియల్ సైన్సెస్‌పై అడ్వాన్స్?గా అవగాహన ఉండాలి.క్యాడ్ (సీఏడీ) వినియోగం సిమ్యులేషన్ టూల్స్, ప్రాసెస్ ఆటోమేషన్ టెక్నాలజీ నేర్చుకుని ఉండాలి.

"ప్రభుత్వం గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ రంగంపై దశలవారీగా మరో ఐదేళ్లలో భారీ ఎత్తున 8 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతోంది. 2030 నాటికి ఏడాదికి 50 లు. టెక్నాలజీ కోర్సులతో పాటు రిసెర్చ్?పై ఆసక్తి ఉన్న యువతను ఈ రంగంలోని సంస్థలు ప్రోత్సహిస్తున్నాయి. హైడ్రోజన్ ఎనర్జీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాలు మాత్రం ఉత్పత్తి చేయడానికి అధిక వ్యయం. అందువల్ల దీన్ని వినియోగించడానికి చాలా మంది వెనకాడుతున్నారు. పెద్ద సంస్థలు ఒక పక్క హైడ్రోజన్ ఎనర్జీని ప్రొడక్షన్ చేస్తున్నా ఉత్పత్తి వ్యయం తగ్గించేందుకు రకరకాల పరిశోధనలపై దృష్టి పెట్టాయి. ఎలక్ట్రాలసిస్ ప్రక్రియను సులభతరం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. ఈ తరహా పరిశోధనలపై ఆసక్తి ఉన్నవారు ఇందులో ఉన్నత స్థాయిలో రాణించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇంజినీరింగ్, టెక్నికల్ విద్యార్హతలు ఉన్నవారు హైడ్రోజన్ ప్రొడక్షన్ ఇంజినీర్లు, సేఫ్టీ ఇంజినీర్, ప్రాజెక్ట్ మేనేజర్, రెన్యువబుల్ ఎనర్జీ కన్సల్టెంట్స్, ఎలక్ట్రోక్షల మెట్రిక్ టన్నుల హైడ్రోజన్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నందున దాదాపు ఊహించని స్థాయిలో 6 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. శిలాజ ఇంధనానికి ప్రత్యామ్నాయంగా హైడ్రోజన్ ఎనర్జీకి క్రమాంగా డిమాండ్ పెరుగుతోంది. అందువల్ల ఈ రంగంలోకి ప్రవేశించే యువత భవిష్యత్తుకు ఆర్థిక మాంద్యాలు ఏ మాత్రం అడ్డురావు" – యస్.వి. సురేష్, సంపాదకులు, ఉద్యోగ సోపానం

# వేదాల ప్రతిరూపంగా వెలసిన పవిత్ర ప్రదక్షిణ మార్గాల పూర్తి వివరాలు!?



కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు వెలసిన తిరుమల భూలోక వైకుంఠంగా ఖ్యాతి చెందింది. శ్రీనివాసుడు అర్చావతారంగా వెలసి ఉన్న గర్భాలయాన్ని ఆనంద నిలయం అని అంటారు. శ్రీనివాసుని ఆలయం చుట్టూతా ఉన్న నాలుగు వీధులను పవిత్ర మాడ వీధులని అంటారు. శ్రీవారికి ప్రతిరోజూ జరిగే ఉంజల్ సేవ, బ్రహ్మోత్సవాలు మొదలుకుని ఇతర సేవల్లో మలయప్పస్వామి తన ఉభయ దేవేరులతో కలిసి ఈ మాడ వీధుల్లోనే ఊరేగుతాడు. పరమ పవిత్రమైన ఈ మాడ వీధుల్లో భక్తులు మొదలుకుని, అర్చకులతో సహా ఎవరూ పాదరక్షలు ధరించరు. ఇది ఆలయ సంప్రదాయం. అసలు ఇంతకూ ఈ మాడ వీధులకు అంతటి పవిత్రత ఎలా వచ్చింది? మాడ వీధుల చరిత్ర ఏమిటో ఈ కథనంలో తెలుసుకుందాం.

**మాడ వీధులనే పేరు ఇలా వచ్చింది?**

తమిళంలో ఆలయానికి చుట్టూ అర్చకులు నివసించే ఇళ్లు ఉన్న వీధులను పవిత్రంగా భావించి 'మాడాం' అని పిలుస్తారు. ద్రవిడ సంప్రదాయం అధికంగా ఉన్న తిరుమలలో ఈ 'మాడాం' అనే పదం కాలక్రమేణా మాడవీధులుగా మారింది.

**మాడ వీధుల చరిత్ర**

ఒకప్పుడు ఆలయం చుట్టూ స్వామి వారు వాహనంలో ఊరేగటానికి గాను సరియైన వీధులుండేవి కావు. అంచేత బ్రహ్మోత్సవాల సమయంలో ధ్వజారోహణ ఇక్కడ చేసినా మిగతా కార్యక్రమాలు, ఊరేగింపులు తిరుచానూరులో జరిపేవారు. భగవద్ శ్రీ రామానుజుల వారు దేవాలయం చుట్టూ వీధులను ఏర్పరచి స్వామి వారు ఆ వీధుల్లో ఊరేగేందుకు తగిన ఏర్పాట్లు చేశారు. తదనంతరం తితిదే మాస్టర్ ప్లాన్?లో భాగంగా వీధుల్ని మరింత వెడల్పు చేసి సుందరంగా తీర్చిదిద్దారు. ఇవే ప్రస్తుతం మనం తిరుమల ఆలయం చుట్టూ చూస్తున్న పవిత్ర మాడ వీధులు.

**వేదాలే వీధులుగా**

తిరుమల ఆలయం చుట్టూ ఉన్న నాలుగు మాడ వీధులను నాలుగు వేదాలకు ప్రతీకలుగా భావిస్తారు. హిందూ సంప్రదాయం ప్రకారం వేదాలు ఎంత పవిత్రమో ఈ మాడ వీధులు కూడా అంతే పవిత్రం. నాలుగు మాడ వీధుల గురించి వివరంగా తెలుసుకుందాం.

**తూర్పు మాడ వీధి**

శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉన్నదే తూర్పు మాడ వీధి. శ్రీవారి ఆలయం ముందు నుంచి పుష్కరిణి వరకుండే వీధిని తూర్పు మాడ వీధి అంటారు. ఒకప్పుడు పుష్కరిణి గట్టు పైన కూడా ఇళ్లుండేవి. ఈ వీధిలోనే శ్రీవారి కొయ్య రథం ఉండేది. శ్రీవారి ఆలయానికి ఎదురుగా ఉండే వీధిని సన్నిధి వీధి అంటారు. ఒకప్పుడు సన్నిధి వీధి, వేయికాళ్ల మండపం ఉండేవి. సన్నిధి వీధికి ఇరు ప్రక్కలా అంగళ్లు ఉండేవి. ఈ వీధికి ప్రారంభంలో గొల్ల మండపం, చివరలో బేడి ఆంజనేయస్వామి గుడి ఉండేవి. క్రీ.శ. 1464 నాటి శాసనం ప్రకారం ఎర్రకంప దేవకుమారుడు సాళువ మల్లయ్య దేవ మహారాయ వెయ్యి కాళ్ల మండపం కట్టించారు. ఆలయ విస్తరణలో టీటీడీ వారి మాస్టర్ ప్లాన్?లో భాగంగా కళా నైపుణ్యం గల చారిత్రాత్మక కట్టడం వెయ్యి కాళ్ల మండపం తొలగించడం జరిగింది.

**పడమర మాడ వీధి**

శ్రీవారి ఆలయానికి వెనక వైపున ఉన్నదే పడమరమాడ వీధి. ఈ పడమర మాడ వీధిలోనే ఒకప్పుడు ఎన్నో మఠాలు, సత్రాలు ఉండేవి. ప్రస్తుతం తిరుమల చిన జీయర్ స్వామి మఠం, కర్ణాటక కల్యాణ మండపం, వసంత మండపం ఉన్నాయి. పడమర మాడ వీధి ప్రారంభంలోనే అనంతాళ్వారు తోట ఉంది.

**ఉత్తరమాడ వీధి**

శ్రీవారి ఆలయానికి ఎడమ వైపు ఉన్నదే ఉత్తరమాడ వీధి. ఇక్కడే శ్రీవారి పుష్కరిణికి పడమటి వైపున పాత పుష్కరిణి ఉండేది. విజయనగర రాజుల పాలన కాలంలో అచ్యుతరాయలు 16వ శతాబ్దంలో ఈ పుష్కరిణిని మళ్లీ తవ్వించి 'అచ్యుతరాయ కోనేరు' అని పేరు మార్చాడని చెబుతారు. కొందరు ఆ పేరుతో మరో కోనేరు తవ్వించాడంటారు. ఏది ఏమైనా ఇది శ్రీవారి పుష్కరిణి గానే ప్రసిద్ధి గాంచింది. ఉత్తరమాడ వీధిలో ఉత్తరాది వారి మఠం, తిరుమల నంబి తోళపు కైంకర్య నిలయం, అహోబిల మఠం శ్రీ వైఖానస అర్చక నిలయం ఈ వీధిలోనే ఉన్నాయి. స్వామి పుష్కరిణి ఈ వీధిలోనే ఉంది. శ్రీవారి ఆలయానికి ఉత్తర దిశలో వరాహ స్వామి ఆలయం ఉంది. శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తులు ముందుగా వరాహస్వామిని దర్శించిన తర్వాతనే శ్రీవారి దర్శనానికి వెళ్లడం ఆలయ సంప్రదాయం.

**శ్రీవారిని సేవించిన మహాభక్తుల నివాసాలు ఇక్కడే!**

ఒకప్పుడు ఈ వీధిలోనే తాళ్లపాకవారి ఇల్లు ఉండేది. తరిగొండ వెంగమాంబ మొదట్లో ఇదే వీధిలో గల ఇంటిలో నివసించేది. ఆమె సమాధి తరిగొండ బృందావనం ఇదే వీధిలో అర్చకుల నివాస సముదాయం వెనక వైపుగా ఉంది. ఒకప్పుడు రాజులు విడిది చేసే అంతఃపురం కూడా ఈ వీధిలోనే ఉండేదని చెబుతారు. ఉత్తరమాడ వీధిలోనే పుష్కరిణి ఒడ్డున శ్రీ వ్యాసరాజ అహన్నిక మంటపం, ఆంజనేయ స్వామి సన్నిధి, శ్రీ విఖనస మహర్షి సన్నిధి ఉన్నాయి. వాటి కెదురుగా శ్రీ రాధాకృష్ణ దేవాలయం, శ్రీ హయగ్రీవ మందిరం కూడా ఇక్కడే కలవు.మహా ప్రదక్షిణం

ఆనంద నిలయం చుట్టూ ఉన్న ఈ నాలుగు మాడ వీధుల్లో చేసే ప్రదక్షిణకి మహా ప్రదక్షిణం అని పేరు. శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వెళ్లి ఏ కారణం చేతనైన శ్రీవారి దర్శనభాగ్యం కలగక పోతే ఈ మాడ వీధులలో మూడు సార్లు ప్రదక్షిణ చేస్తే శ్రీవారిని దర్శించినట్లే అని ఆగమ

# టీఎంసీ పాలనతో బంగాల్ విధ్వంసం సరిదిద్దగలిగేది బీజేపీ మాత్రమే

**బంగాల్:** అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పాలనపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు విమర్శలు గుప్పించారు. టీఎంసీ బంగాల్?ను నాశనం చేసిన తీరును ప్రజలు చూశారని, ఇప్పుడు బీజేపీ మాత్రమే దానిని సరిచేయగలదని తెలిపారు. బంగాల్‌లో బీజేపీకి అనుకూలంగా బలమైన వాతావరణం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే లక్ష్యంతో బీజేపీ కృషి చేస్తోందన్నారు. ఓ వార్త సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కిరణ్ రిజిజు ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'బంగాల్ పరిస్థితి ఇప్పుడు చాలా స్పష్టంగా కనిపిస్తోంది. నేను అక్కడికి వెళ్లి ప్రజలను కలిశాను, సమావేశాలు నిర్వహించాను. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ ప్రభావం క్షేత్రస్థాయి వరకు చేరుకుంది. టీఎంసీ ఎలా రాష్ట్రాన్ని దెబ్బతీస ిందో ప్రజలు గ్రహించారు. దాన్ని సరిచేయ ఁగలది బీజేపీ మాత్రమే అని ప్రజలకు స్పష్టవె ు ంది. బంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం రావడం చాలా కీలకం. సామాజిక, రాజకీయ రంగాల్లో




ఒకప్పుడు బంగాల్ నాయకత్వ పాత్ర పోషించేది. ఈశాన్య రాష్ట్రాలు కూడా బంగాల్?పై ఆధారపడేది. రాష్ట్ర సంస్కృతి, ఆర్థిక వ్యవస్థ ఈశాన్యంపై సానుకూల ప్రభావం చూపాయి. కానీ ఇప్పుడు ఆ రాష్ట్రం ఆదాయంలో వెనుకబడి పోవడం బాధాకరం'అని కిరణ్ రిజిజు తెలిపారు.ప్రధాని మోదీ సంకల్పం ఇదేకాంగ్రెస్, కమ్యూనిస్ట్, త్వాత టీఎంసీ పాలించి బంగాల్?ను వెనుకపడేలా చేశాయని కిరణ్ రిజిజు ఆరోపించారు. ప్రధాని మోదీ సందేశం స్పష్టంగా ఉంది. బంగను మళ్లీ ఆర్థిక శక్తిగా మార్చాలని, కోల్‌కతాను కేవలం సిటీ ఆఫ్ జాయ్?గానే కాకుండా భవిష్యత్ నగరంగా తీర్చిదిద్దాలని అనుకుంటున్నారు. ప్రజల్లో ఆయనపై విశ్వాసం పెరిగి గ్రామ స్థాయికి చేరుకుంది అని రిజిజు పేర్కొన్నారు.

ఫైర్ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు సంబంధించి సీఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలపై కిరణ్ రిజిజు స్పందించారు. ఓటర్ల జాబితాల సమగ్ర తను నిర్ధరించడానికి ఎసిఐఆర్ తప్పనిసరి అని చెప్పారు. అక్రమ వలసదారులు, మరణిం చిన వారి పేర్లను కూడా తొలగించాల్సి ఉంటుందని తెలిపారు. దీనికి ఎందుకు వ్యతిరేప్పదని, ప్రజలు అలాంటివి ఓడించినందుకు మహిళల ఆగ్రహాన్ని వారు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ బిల్లును ప్రతిపక్షం వ్యతిరేకించడం ఊహించలేనిదని అన్నారు. తమకు 2/3 వంతు మెజారిటీ లేదని, సాధారణ మెజారిటీ మాత్రమే ఉందని కావాలనే వ్యతిరేకిస్తున్నారు'మహిళా రిజర్వేషన్ అమలుకు రోడ్‌మ్యాప్ ఇప్పటికే 2023 చట్టంలో స్పష్టంగా ఉందని తెలిపారు. డిలిమిటేషన్‌ను ఈ బిల్లుకు అనుసంధానించారని అంటున్నారని, కానీ 2026 జనగణన తర్వాత డిలిమిటేషన్ చేసి అమలు చేస్తామని చట్టంలోనే ఉందని తెలిపారు. అప్పుడెందుకు వ్యతిరేకించలేదని ప్రశ్నించారు. ప్రతిపక్ష ఆరోపణలపై స్పందిస్తూ, లోక్‌సభలో జరిగిన చర్చల్లో అన్ని రాష్ట్రాలకు 50 శాతం సీట్లు పెరుగుతాయని, అందులో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ ఉంటుందని స్పష్టంగా చెప్పామని తెలిపారు. వాళ్లు కేవలం వ్యతిరేకించడానికే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందోని ఆరోపిస్తున్నారని అన్నారు. ఈ బిల్లు ఓడిపోవడం బీజేపీకి లాభమా నష్టమా అని ప్రశ్నించగా, దీనిని రాజకీయ కోణంలో చూడాల్సి విషయం కాదని కిరణ్ రిజిజు తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వడమే ముఖ్యమైనదని అన్నారు.

## ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తే అందుకు తగ్గ పరిణామాలు ఎదుర్కోక తప్పదు

**జమ్ముకశ్మీర్:** ఉగ్రవాదంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించే దేశాలు అందుకు తగిన పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరి ంచారు. కిర్గిస్థాన్ లో జరిగిన షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గత ఏడాది జమ్ముకశ్మీర్ లోని పహల్గామ్ లో జరి గిన ఉగ్రదాడి గురించి రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తావించారు.పవాల్గామ్ ఉగ్రదాడి ఘటన యావత్ మానవాళిని కుదిపేసిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆ దాడి అనంతరం 'ఆపరేషన్ సింధూర్ చేపట్టి ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా తప్పించుకోలేరని భారత్ నిరూపించిందని తెలిపారు. ఉగ్రవాదమే ప్రపంచానికి ప్రధాన ముప్పుగా మారిందని వ్యాఖ్యానించారు. తీవ్రవాదం, ఉగ్రవాదంతో పలు సమస్యలు ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ పేరు ప్రస్తావించకు ండా ప్రభుత్వ మద్దతుతో జరిగే సీమాంతర ఉగ్రదాడులను అస్సలు విస్మరించకూడదని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ



ప్రమాణాలకు తావులేదని అన్నారు. ఉగ్రవాదులకు సాయపడుతూ ఆశ్రయం కల్పించేవ ారిపై చర్యలు తీసుకోవడంలో ఎస్‌సీవో వెనకాడకూడదని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షోభం గురించి కూడా ఆయన మాట్లాడారు. గత కొన్నేళ్లుగా జరిగిన వరుస ఘర్షణల్లో అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, భారీ ఆస్తి నష్టం కూడా వాటిల్లిందని చెప్పారు. ఉగ్రవాద బెదిరింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఈ క్రమంలో ఉద్రిక్తతల పరిష్కారానికి దౌత్య మార్గాలను అనుసరించాలన్నారు.

# రాజీవ్‌గాంధీ హత్య కేసులో 31 ఏళ్ల జైలు జీవితం


**న్యూ ఢిల్లీ :** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో దోషిగా జైలుశిక్ష అనుభవించిన ఎమ్‌జీ పెరారివాళన్.. తాజాగా న్యాయవాదిగా మారా రు. తమిళనాడు-పుదుచ్చేరి బార్ అసోసియేషన్ లో న్యాయవాదిగా ఆయన తన పేరు నమోదు చేసుకున్నారు. నాడు రాజీవ్ గాంధీ హత్య కేసులో 31 ఏళ్లపాటు జైలు జీవితం గడిపిన పెరారివాళన్ 2022లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విడుదలయ్యారు.ఆ తర్వాత బెం గళూరులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లా కాలే జీలో న్యాయవిద్యను అభ్యసించారు. అక్కడ డిగ్రీ పూర్తి చేసి 2025లో ఆల్ ఇండియా బార్ నిర్వ హించిన పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. త్వం ్లో ఆయన మద్రాస్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయనున్నారు. ఈ సందర్భంగా పెరారివాళన్ మీడియాతో మాట్లాడుతూ.. సరైన న్యాయ సహాయం అందక జైళ్లల్లో మగ్గిపోతున్న వేలాది మంది ఖైదీల గొంతుకగా మారడమే తన లక్ష్యమని చెప్పారు. న్యాయం అందని నిరుపేద జీవిత ఖైదీల కోసం తాను పనిచే యాలనుకుంటున్నట్లు తెలిపారు.కాగా, 1991



మే 21న తమిళనాడులోని శ్రీ పెరంబదూర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాజీవ్‌గాంధీపై ఓ మహిళ ఆత్మాహుతి దాడికి పాల్పడింది. ఆ బాంబు తయారీకి అవసరమైన రెండు బ్యాటరీలను నాటి 19 ఏళ్ల పెరారివాళన్ కొనుగోలు చేసి ఇచ్చారు. ఈ కేసులో పెరారివాళన్‌కు 1998లో తొలుత ఉగ్రవాద వ్యతిరేక కోర్టు మరణశిక్ష విధించింది. 2014లో సుప్ర ీంకోర్టు దాన్ని జీవిత ఖైదుగా మార్చింది. ఆ తర్వాత తమిళనాడు గవర్నర్ క్షమాభిక్ష ప్రసాదించడంతో ఆయన్ను విడుదల చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఉత్తర్వులు జారీచేసింది.

# సిక్కిం అభివృద్ధిని కాంగ్రెస్ అడ్డుకుంది- ఆ విధానాలకు కేంద్రం కట్టుబడి ఉంది: మోదీ

**సిక్కిం :** సిక్కిం పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. సిక్కిం అభివృద్ధిని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అడ్డుకున్నాయని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాకే అభివృద్ధి మళ్లీ పుంజుకుందని అన్నారు. మతం, రాజకీయాల పేరుతో దేశాన్ని విడగొట్టే ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో హిమాలయ రాష్ట్రమైన సిక్కిం జాతి ఐక్యతను సగర్వంగా చాటిచెబుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 'ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని సిక్కిం అద్భుతంగా ప్రతిబింబిస్తోందని ప్రశంసించారు. సిక్కిం రాష్ట్ర ఆవిర్భావించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.'బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు సాధిస్తున్న అభివృద్ధి చాలా ముందే సాధ్యమయ్యేది. కానీ వరుసగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు సిక్కిం అభివృద్ధిని అడ్డుకున్నాయి. అభివృద్ధి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశాయి. సివోక్-రాంగ్పో రైల్వే ప్రాజెక్టు 2008-09లోనే ఆమోదం లభించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఎలాంటి పురోగతి లేదు. కేవలం పేపర్ మీదనే



పనులు జరిగాయి. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి జోరందుకుంది. తొలిసారిగా సిక్కింకు రైలు రాబోతోంది' అని ప్రధాని మోదీ అన్నారు.ఈశాన్య రాష్ట్రాలు దేశానికే అష్టలక్ష్మి : మోదీ సిక్కిం, ఈశాన్య ప్రాంతం మన దేశానికి ముఖ్య భాగాలే కాదని, అవి అష్టలక్ష్మి లాంటివి అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యాక్ట్ ఈస్ట్ పాలసీతో పాటు, ఈశాన్య ప్రాంత అభివృద్ధికి యాక్ట్ ఫాస్ట్ విధానాన్ని కూడా అమలు చేస్తున్నామనిటీని మరింత బలోపేతం చేయడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందనట్టు చెప్పారు. మౌలిక సదుపా యాల కల్పన ద్వారా సికైనప్రధాని ఉద్ఘాటించారు. 'పర్యాటక రంగమే సిక్కిం బలం' సిక్కిం ఆర్థిక వృద్ధికి పర్యాటక రంగమే కీలకమని మొత్తం విస్తీర్ణంలో 1 శాతం కూడా లేని సిక్కింలో, 25 శాతం వృక్ష జాతులు ఉన్నాయి. 500కు పైగా పక్షుల జాతు లు, 700కు పైగా సీతాకోకచిలుకలు, అరణ్య సంపద, అలాగే కాంచెంజుంగా పర్వత మహిమ సిక్కింను ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. ప్రకృతి సౌందర్యం వల్ల పర్యటకులు మళ్లీ మళ్లీ రావాలనుకునే రాష్ట్రంగా సిక్కిం నిలుస్తోంది. రాష్ట్రంలోని రోడ్ల పరిశుభ్రత, గాలి స్వచ్ఛత చూస్తుంటే, ఇక్కడి ప్రజలు ప్రకృతి పరిరక్షణకు నిజమైన బ్రాండ్ అంబాసిడర్లు అని స్పష్టమవుతోంది. నేను ఆర్కిడేరియంను సందర్శించా. అక్కడ చాలా సమయం గడిపాను. ప్రకృతి ప్రేమికులైన పర్యటకులకు నేను చెప్పేది ఆర్కిడ్లను చూడకపోతే, వారు ఏమీ చూడనట్లే. ఈ సంవత్సరం సిక్కిం అన్ని పర్యాటక రికార్డులను బద్దలు కొడుతుందని నేను విశ్వసిస్తున్నా' అని ప్రధాని మోదీ తెలిపారు.పలు కీలక ప్రాజెక్టులు ప్రారంభం సిక్కిం రాష్ట్ర స్థాపన వేడుకల ముగింపు సందర్భంగా రూ.4వేల కోట్లకు పైగా విలువైన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. ఈ ముగింపు వేడుకల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బురపరిచాయి. ముఖ్యంగా భారత పటం ఆకారంలో పలువురు కళాకారులు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. సిక్కింలో మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ విద్య, విద్యుత్, పట్టణాభివృద్ధి, పర్యావరణం, పర్యాటకం, వ్యవసాయం వంటి విస్తృత రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులున్నాయి.

# రాజకీయాల కోసమే రిజర్వేషన్ బిల్లు

**న్యూ ఢిల్లీ :**ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. మహిళలను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించిన పాపానికి ఇప్పుడు ప్రధాని మోదీ ఇప్పుడు ప్రాయశ్చిత్తం చేసుకునే సమయం వచ్చిందని పేర్కంది. లోక్‌సభలో ప్రస్తుత సీట్లతోనే మహిళా రిజర్వేషన్ అమలు చేసే విధానంపై చర్చించేం దుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను ఆమోదించాలనే మోదీ కుటిల ప్రయత్నాన్ని ప్రతిపక్షాలు ఐక్యత వల్ల ఘోరంగా విఫలమైంది.



ప్రతిపక్షాలు డిమాండ్? చేస్తున్న పనిని ప్రధాని మోదీ చేయాల్సి సమయం ఆసన్నమైంది. నారీ శక్తి వందన్ అధినియమ్ 2023 అమలుపై స్పష్టత తీసుకురావాలి. ఈ చట్టం ఏప్రిల్ 16, 2026 రాత్రి ఆలస్యంగా నోటిఫై చేశారు. 2029 నుంచి ప్రస్తుత లోక్‌సభ 543 సీట్లతోనే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయడం సాధ్యం, అవసరం, తప్పనిసరి' అని జైరాం రమేశ్ తెలిపారు.'మహిళా రిజర్వేషన్ అసలు లక్ష్యం కాదు'ప్రత్యేక పార్లమెంట్ సమావేశంలో మహిళా రిజర్వేషన్ అసలు లక్ష్యం కాదని జైరాం రమేశ్ ఆరోపిం చారు. డిలిమిటేషన్ ద్వారా రాజకీయ ప్రయోజ నం పొందడమే ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రధాని రాజకీయ రక్షణ కోసం డిలిమిటేషన్‌ను ముందుకు తీసుకురావడానికి ప్రయత్నించారని ఆరోపించారు. మహిళలను రాజకీయ అజెండా కోసం వినియోగించిన తప్పును సరిదిద్దుకుని, వారికి న్యాయం చేయాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. ప్రస్తుత లోక్‌సభ సీట్లలోనే మహిళా రిజర్వేషన్ చేయడానికి వర్షాకల సమావేశంలో లేదా అంత ంటే ముందే బిల్లు తీసుకురావాలని కోరారు.

## ఆర్‌కామ్ కేసులో 3034 కోట్ల ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ

**ముంబై:** రిలయన్స్ కమ్యూనికేషన్స్ లిమిటెడ్ బ్యాంకు ఫ్రాడ్ కేసులో సుమారు 3034 కోట్ల ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అటాచ్ చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటి వరకు రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూపుకు చెందిన సుమారు 19,344 కోట్లు అటాచ్ చేశారు.అటాచ్ చేసిన ప్రాపర్టీల్లో ముంబైకి చెందిన ఉషా కిరణ్ బిల్డింగ్, ఖండాలాలోని ఫార్మ్‌హౌజ్, అహ్మదాబాద్‌లోని సనాంద్‌లో ఉన్న భూమి ఉన్నాయి. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థకు చెందిన 7.71 కోట్ల విలువైన షేర్లను కూడా జప్తు చేశారు. అనిల్ అంబానీకి చెందిన రైస్ ట్రస్ట్ ఆధీనంలో ఆ గ్రూపు ఉన్నది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఏర్పడిన సిట్ బృందం



రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూపు కేసులను విచారిస్తున్నది.మనీల్యాండరింగ్‌తో పాటు నిధుల మళ్లింపు, బ్యాంక్ నిధుల దుర్వినియోగం కోణంలో కేసు విచారణ జరుగు న్నది. ఎస్బీఐ, పీఎన్బీ, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎల్ఐసీ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సీబీఐ కేసులు నమోదు చేసింది.

## దేశవ్యాప్తంగా హీట్‌వేవ్.. గరిష్ట స్థాయికి విద్యుత్ వినియోగం.. ఒక్క రోజే 256 గిగావాట్ల వాడకం

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా హీట్‌వేవ్ కొనసాగుతు న్నది. ఎండలు దంచికొడుతున్నాయి. చాలా చోట్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి, కొన్ని చోట్ల వరుసగా గత కొన్ని రోజుల నుంచి ఎండ తీవ్రత 40 డిగ్రీలు దాటుతోంది. అయితే అదే స్థాయిలో విద్యుత్తు వినియోగంకూడా జరుగుతున్నది. సోమవారం ఒక్క రోజే దేశవ్యాప్తంగా గరిష్టంగా 255.85 గిగావాట్ల విద్యుత్తును



వినియోగించినట్లు ప్రభు త్వం పేర్కొన్నది. ఎయిర్ కండీషనర్లు, డిజర్ట్ కూలర్లు అధికంగా వాడడం వల్ల విద్యుత్తు వినియోగం కూడా పీక్ స్థాయికి చేరుకున్నది. విద్యుత్తు శాఖ డేటా ప్రకారం సోమవారం , ఏప్రిల్ 27వ తేదీన సుమారు 256 గిగా వాట్ల విద్యుత్తు వినియోగం జరిగినట్లు తెలిసింది. ఈనెలలో విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ఈ నెల రెండో అర్థభాగం నుంచి విద్యుత్తు మోత మోగుతున్నది. శుక్రవారం రోజు 252.07 గిగావాట్లు, శనివారం ఏప్రిల్ 25వ తేదీన 256.11 గిగావాట్ల వినియోగం జరిగినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. అయితే గత ఆదివారం విద్యుత్తు వినియోగం తగ్గింది. ఆదివారం 238.15 గిగావాట్ల విద్యుత్తును వినియోగించారు. కమర్షియల్, ఇండస్ట్రియల్ కంపెనీలు ఎక్కువగా సెలువు తీసుకోవడం వల్ల ఆదివారం విద్యుత్తు వినియోగం తగ్గినట్లు అంచనా వేశారు. దీంతో పాటు కొన్ని చోట్లు డస్ట్ స్టార్మ్, వర్షాలు పడడం వల్ల ఆదివారం వినియోగం తగ్గింది.

# ఎన్నికల ఫలితాల ముంగిట తిరుచెందూర్ మురుగన్ 'విశ్వరూప దర్శనం' చేసుకున్న విజయ్

**తిరుచెందూర్ :**తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ముగిసి.. ఫలి తాల కోసం ఎదురు చూస్తున్న వేళ.. టీవీకే చీఫ్ విజయ్ తిరుచెందూర్‌లోని మురుగన్ ఆల యాన్ని సందర్శించారు. పోలింగ్ ముగిసిన తర్వాత కొద్ది రోజులపాటు ఇంటికే పరిమిత ్మైన విజయ్.. మంగళవారం నాడు ఆధ్యాత్మిక యాత్ర చేపట్టారు. సోమవారం రాత్రి ప్రయివేట్ విమానంలో చెన్నై నుంచి మదురై వెళ్లిన విజయ్.. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిరుచెందూర్ వెళ్లి వేకువ జామున ఆలయాన్ని సందర్శించుకున్నారు.విజయ్ మద ుర్రై చేరే సరికి అర్ధరాత్రి అయినప్పటికీ.. పెద్ద సంఖ్యలో అభిమానుల తమ నాయకుడి కోసం ఆసక్తిగా ఎదురు చూశారు. కారు సన్‌రూఫ్ ద్వారా వారికి కాసేపు అభివాదం చేసిన విజయ ్.. అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఎప్పుడు తెల్ల చొక్కా, ప్యాంట్‌తో కనిపించే విజయ్.. ఆలయ సందర్శనకు వెళ్తున్న సందర్భంగా సంప్రదాయ పట్టు పంచె, చొక్కా ధరించారు.మంగళవారం వేకువజామున మురుగన్ ఆలయానికి వెళ్లిన



విజయ్.. ప్రత్యేక విశ్వరూప దర్శనం చేసుకొని పూజలు చేశారు. ఆయనకు ఆలయ అధికారులు సగౌరవంగా స్వాగతం పలికారు. దర్శనం చేసుకున్న అనంతరం విజయ్ తిరిగి మదురై మీదుగా చెన్నై బయల్దేరి వెళ్లారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత విజయ్ కింగ్ మేకర్ కానున్నారని.. ప్రభుత్వ ఏర్పాటులో ఆయన పార్టీ కీలకం కావొచ్చనే విశ్లేషణలు వినబడుతు న్నాయి. ఇలాంటి తరుణంలో విజయ్ తిరుచ ందూర్ వెళ్లి మురుగన్ విశ్వరూప దర్శనం చేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. తమిళనాడులోని ఆరు ప్రముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల్లో తిరుచెందూర్ ఒకటి. ఇందులో ఐదు సుబ్రహ్మణ్య క్షేత్రాలు కొండపై ఉంటే.. తిరుచెందూర్ ఆలయం మాత్రం సముద్ర తీరాన ఉంటుంది. శూరపద్ముడిని హతమొదిం చడానికి సుబ్రహ్మణ్యుడు ఇక్కడే తన సైన్యాన్ని సిద్ధం చేసుకున్నాడని పురాణాలు చెబుతు న్నాయి.ఈ శూర సంహారం అనేది దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు ప్రతీక. కాబట్టి ఎన్నికల్లో విజయం చేకూరాలనే కోరికతోనే విజయ్ ఈ ఆలయాన్ని సందర్శించుకున్నారని భావిస్తున్నారు. విజయ్ క్రిస్టియన్, అయిన ప్పటికీ మురుగన్ ఆలయాన్ని సందర్శించారు. తద్వారా తాను అందరి విశ్వాసాలను గౌరవిస్తానని చెప్పకనే చెప్పారు. మురుగన్ విజయానికి చిహ్నమని.. ఎన్నికల ఫలితాలకు ముందు ఇక్కడికి వస్తే విజయం తథ్యమని నమ్ముతారు.తమిళనాడు సీఎంలుగా పని చేసిన ఎంజీఆర్, జయలలిత తిరుచెందూర్ సుబ్రహ్మణ్యేశ్వరుడి పట్ల ఎంతో నమ్మకంగా ఉండేవారు. ఎంజీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఈ ఆలయ అభివృద్ధి కోసం చాలా కృషి చేశారు. జయలలిత సీఎంగా ఉన్నప్పుడు ఎన్నికలకు ముందు తిరుచెందూర్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించేవారు. ఆమె చేయించారు. వివాదాలు చుట్టుముట్టినప్పుడు, కష్టాల్లో ఉన్నప్పుడు ఆమె ఈ ఆలయాన్ని సందర్శించే వారు. అంతేకాదు ప్రస్తుత సీఎం స్టాలిన్ సతీమణి దుర్గ సైతం తరచుగా ఈ ఆలయాన్ని సందర్శిస్తుంటారు. తమిళనాడు సీఎంలుగా పని చేసిన పన్నీర్ సెల్వం, పళనిస్వామి సైతం తిరుచెందూర్ ఆలయాన్ని సందర్శించారు. 2004 డిసెంబర్‌లో వచ్చిన సునామీ తమిళ ాడు తీరంపైనా తీవ్ర ప్రభావం చూపిన సంగతి తెలిసిందే. కారణంగా మిగతా ప్రాంతా ల్లో సముద్ర జలాలు ముందుకు రాగా.. తిరుచె ందూర్‌లో మాత్రం సముద్రుడు వెనక్కి తగ్గాడు.

## సోషల్ మీడియా పోస్టుల కేసు.. పూడి శ్రీహరికు సుప్రీంలో ఎదురుదెబ్బ



**ఢిల్లీ, ఏప్రిల్ 28 :** ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాజీ సీపీఆర్వో పూడి శ్రీహరికు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ప్రస్తుత ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడుపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టినట్లు నమోదైన కేసులో రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై స్టే విధించేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. అసలు కేసు ఏమిటి..? చంద్రబాబుపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు, అభ్యంతరకర చిత్రాలను పోస్ట్ చేశారనే ఆరోపణలు పూడి శ్రీహరిపై ఉన్నాయి. చంద్రబాబు చేతిలో కత్తి పట్టుకుని ఉన్నట్లు యానిమేషన్ చిత్రాలను సృష్టించి, వాటిని వైరల్ చేశారని టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. చిత్తూరు జిల్లా కుప్పం పోలీసులు ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఏప్రిల్ 1వ తేదీన తాడేపల్లిలోని శ్రీహరి నివాసం వద్ద ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఆయన ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారం న్యాయస్థానాల్లో పలు మలుపులు తిరిగింది. హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు..పోలీసులు నిబంధనలు పాటించకుండా అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని శ్రీహరి తరపున హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలైంది. ట్రయల్ కోర్టు తొలుత శ్రీహరి రిమాండ్‌ను నిరాకరించగా, పోలీసులు దీనిని హైకోర్టులో సవాలు చేశారు. హైకోర్టు ఈ రిమాండ్ నిరాకరణపై స్టే విధించింది. తనపై జరుగుతున్నది రాజకీయ కక్షసాధింపు అని, తన ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని పేర్కొంటూ పూడి శ్రీహరి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మధ్యంతర రక్షణ కల్పించలేం: సుప్రీంకోర్టుఈ విచారణలో ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసుపై (బుధవారం) హైకోర్టులో విచారణ జరగాల్సి ఉన్నందున, పూడి శ్రీహరి, మరో నిందితుడు గిరీశ్ కుమార్ రెడ్డిలకు ఎలాంటి మధ్యంతర రక్షణ కల్పించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు నిరాకరించిన ధర్మాసనం, తదుపరి విచారణను వేసవి సెలవుల వెకేషన్ బెంచ్ ముందుకు వాయిదా వేసింది. హైకోర్టులో విచారణ ఉన్నందున సుప్రీంకోర్టు జోక్యం చేసుకోకపోవడంతో పూడి శ్రీహరి భవిష్యత్తు ఇప్పుడు హైకోర్టు తీర్పుపై ఆధారపడి ఉంది. సోషల్ మీడియాలో పోస్టుల విషయంలో రాజకీయ నేతల మధ్య జరుగుతున్న ఈ న్యాయపోరాటం ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ఏపీఎస్‌ఆర్టీసీ మరో 1,450 విద్యుత్ బస్సులు - 500 డీజిల్ బస్సులకు 'రెట్రోఫిట్టింగ్'

**అమరావతి, ఏప్రిల్ 28:** ఏపీఎస్‌ఆర్టీసీ మరో 1,450 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయడానికి సిద్ధమవుతోంది. ఈ ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిం ది. 'సుస్థిర ఎలక్ట్రిక్ వాహన విధానం (4.0)'లో భాగంగా ప్రస్తుతం ఆర్టీసీలోని 8,375 డీజిల్ బస్సుల స్థానంలో 2031 నాటికి ఎలక్ట్రిక్ బస్సు లను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. పీఎం ఈ బస్ సేవపథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రానికి 1,050 బస్సులను కేటాయించింది. ఈ కేటాయింపులో 11 నగరాల కోసం 750 బస్సులు, తిరుమల-తిరుపతి ఘాట్ మార్గంలో నడపడానికి ఉద్దేశించిన 300 బస్సులు ఉన్నాయి. ఈ బస్సుల కోసం కేంద్ర ప్రభుత్వమే స్వయంగా టెండర్లను ఆహ్వానించి రాష్ట్రంలో వాటిని సరఫరా చేసే బాధ్యతను పినాకిల్ ఇండియా లిమిటెడ్? కు అప్పగించింది. ఇప్పుడు కొత్తగా కొనుగోలు చేసేందుకు ప్రతిపాదించిన 1,450 బస్సుల కోసం టెండర్లను ఆహ్వానించే బాధ్యతను ఏపీఎస్ ఆర్టీసీ స్వయంగా చేపడుతుంది. ఈ బస్సులను 'నమూనా కింద లీజు పద్ధతిలో పీపీపీ విధానం ద్వారా కొనుగోలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 1,050 బస్సులు 8 అడుగుల ప్రామాణిక వెడల్పును కలిగి ఉండటం వల్ల వాటిలో సీట్ల సామర్థ్యం తక్కువగా ఉంది. అయితే ఆర్టీసీ ఇప్పుడు 8.5 అడుగుల వెడల్పు




కలిగిన బస్సులను కొనాలని భావిస్తోంది. ఈ పెరిగిన వెడల్పు కారణంగా బస్సుల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లను అమర్చడానికి వీలవుతుందని అధికారులు పేర్కొంటున్నారు. విశాఖపట్నం - భోగాపురం విమానాశ్రయం మధ్య 20 ఏసీ బస్సులు : విశాఖపట్నం నగరం - భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం మధ్య ప్రారంభ దశలో 20 ఏసీ ఎలక్ట్రిక్ బస్సులను నడపడానికి ఏపీఎస్?ఆర్టీసీ ప్రస్తుతం ఒక ప్రణాళికను రూపొందిస్తోంది. ఈ విమానాశ్రయం జూన్ నెలాఖరు నాటికి కార్యకలాపాలను ప్రారంభించనుంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నం నగరం విమానాశ్రయం మధ్య ఎలక్ట్రిక్ బస్సు షటిల్ సేవలను ప్రవేశపెట్టడానికి అధికారులు తగిన చర్యలు చేపడుతున్నారు. 1,000 బస్సులను నడపడానికి ప్రణాళికలు ఎలక్ట్రిక్ బస్సులతో ఆర్టీసీ తన దృష్టిని సారించింది'స్త్రీ శక్తి' పథకం కారణంగా బస్సుల్లో ప్రయాణికుల రద్దీ పెరగడం అలాగే కాలం చెల్లిన వాహనాల స్థానంలో కొత్తవాటిని ప్రవేశపెట్టాల్సిన ఆవశ్యకత ఏర్పడటంతో 15 ఏళ్ల సేవా కాలాన్ని పూర్తి చేసుకున్న బస్సుల స్థానంలో వెంటనే 500 కొత్త సీఎన్?జీ బస్సులను కొనుగోలు చేయడానికి సంస్థ సిద్ధమైంది. ఈ ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అంతేకాకుండా ఇప్పటికే 6,00,000 నుంచి 7,00,000 కిలోమీటర్ల దూరం ప్రయాణించిన 500 డీజిల్ బస్సులకు 'రెట్రోఫిట్టింగ్' (ఆధునీకరణ) చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆ బస్సుల్లో సీఎన్‌జీ కిట్‌లను అమర్చనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా, భాగ్యనగర్ గ్యాస్, మేఘా, గోదావరి గ్యాస్, థింక్ గ్యాస్, హెచ్?పీసీఎల్?, ఐఓసీ వంటి వివిధ సంస్థలు ప్రస్తుతం వేర్వేరు జిల్లాల్లో సీఎన్‌జీని సరఫరా చేస్తున్నాయి. ప్రతి జిల్లాలో అవసరమైన సంఖ్యలో ఉన్న బస్సులకు సీఎన్?జీని సరఫరా చేసే సామర్థ్యం ఆయా సంస్థలకు ఉందో లేదో అధికారులు ప్రస్తుతం అంచనా వేస్తున్నారు. సాధారణంగా ఒక బస్సు రోజుకు సగటున 400 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. ఈ దూరాన్ని అధిగమించడానికి దానికి సుమారు 70 నుంచి 80 కిలోగ్రాముల గ్యాస్ అవసరమవుతుంది. ప్రస్తుతం ఆర్టీసీ ప్రతిరోజూ 7,50,000 లీటర్ల డీజిల్‌ను కొనుగోలు చేస్తుంది. చమురు సంస్థలు ఈ ఇంధనాన్ని ఆర్టీసీకి రాయితీ ధరకే సరఫరా చేస్తున్నాయి. ముఖ్యంగా బయట ఉన్న రిటైల్ ఇంధన కేంద్రాల ధరలతో పోలిస్తే లీటరుకు రూ. 6 నుంచి రూ. 7 తక్కువ ధరకు అందిస్తున్నాయి. ఇప్పుడు ఆర్టీసీ, సీఎన్?జీ విషయంలో కూడా ఇదే తరహా రాయితీని కోరుతోంది. రిటైల్ పంపుల వద్ద ఉన్న ధరలతో పోలిస్తే కిలోగ్రాముకు రూ. 4 నుంచి రూ. 5 వరకు ధరలని విజ్ఞప్తి చేస్తోంది. ఈ విషయానికి సంబంధించి ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి.

## అమరావతి - హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్


**విశాఖపట్నం, ఏప్రిల్ 28:** చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం త్వరలోనే ఐటీపట్నం కాబోతోందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్(అన్నారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. గతంలో చంద్రబాబు సైబరాబాద్ నిర్మించారని.. ఐటీ అభివృద్ధిలో సైబర్ టవర్‌ది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు విజన్‌కు సెల్యూట్ చేస్తున్నామని అన్నారు. ఆయనను దేశం గర్వించే విజనరీ లీడర్‌గా కేంద్ర మంత్రి అభివర్ణించారు. యువనేత లోకేశ్ ఎనర్జీ, నాయకత్వం అద్భుతమని కొనియాడారు. సమస్యల పరిష్కారంలో యువనేతలకు లోకేశ్ ఆదర్శమని పేర్కొన్నారు. తయారీ రంగంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని, భవిష్యత్తులో ఎలక్ట్రానిక్స్ తయారీ అత్యంత



కీలకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. 2024 నుంచి సెమీకండక్టర్ల తయారీపై కేంద్రం దృష్టి సారించిందని తెలిపారు. గూగుల్ వంటి ప్రముఖ సంస్థలు విశాఖపట్నానికి రావడం శుభపరిణామమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. జూన్ 1 నుంచి విశాఖపట్నం రైల్వే జోన్‌ను నోటిఫై చేస్తామని కేంద్ర మంత్రి ప్రకటించారు. అమరావతి - హైదరాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య 70 నిమిషాల్లో, చెన్నై నుంచి అమరావతికి 112 నిమిషాల్లో ప్రయాణం సాధ్యమవుతుందని వివరించారు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు 2 గంటల 08 నిమిషాల్లో ప్రయాణం చేయవచ్చన్నారు. చెన్నై నుంచి కోల్‌కతా మధ్య రైల్వే లైన్లను 4 లేన్లుగా విస్తరించే పనులు చేపడతామని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

## భారత డిజిటల్ భవిష్యత్తుకు విశాఖ నూతన ద్వారం

**విశాఖపట్నం, ఏప్రిల్ 28:** భారత డిజిటల్ భవిష్యత్తుకు విశాఖపట్నం నూతన ద్వారంగా ఎదుగుతోందని అదానీ గ్రూప్ ఛైర్మన్ జీత్ అదానీ అన్నారు. విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ శంకుస్థాపన మాత్రమే కాదని.. ఒక కొత్త యుగానికి పునాది అని వివరించారు. ఎనర్జీ, డేటా, కనెక్టివిటీ.. ఈ మూడు కలిసి భారత అభివృద్ధి తదుపరి దశను ముందుకు నడిపిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ శతాబ్దాన్ని ముందుకు నడిపించే దేశాలు టెక్నాలజీని మాత్రమే కాదు, దాన్ని నిలబెట్టే శక్తివంతమైన వ్యవస్థలను నిర్మించాలని అన్నారు. ఈ అవకాశానికి విశాఖపట్నం కేంద్రబిందువుగా



నిలుస్తోందని చెప్పారు. ఇంటెలిజెన్స్ ఖర్చు అంటే పవర్ ఖర్చే అని, ఇదే భారతదేశానికి ఉన్న గొప్ప ప్రయోజనమని జీత్ అదానీ అన్నారు. ఈ రంగంలో అదానీ గ్రూప్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు

## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి సీ.పీ రాధాకృష్ణన్

**తిరుమల :** భారత ఉపరాష్ట్రపతి (సీ.పీ రాధా కృష్ణన్ తిరుమలలో శ్రీవారిని మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ మహాద్వారం వద్ద అర్చకులు, అధికారులు ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం పలికారు .స్వామివారిని దర్శించు కున్న అనంతరం రంగనాయకుల మండపంలో రాధాకృష్ణన్‌కు పండితులు వేదాశీర్వచనం ,శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి రాం నారాయణరెడ్డి ,టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో రవిచంద్ర, అదనపు ఈవో చౌదరి తదితరులున్నారు. టీటీడీకి రూ. 20 లక్షలు విరాళం తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు కుమార్తె ఆముక్త , కుమారుడు అవనీష్ టీటీడీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు చెరో



రూ. 10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాతలు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్‌ను దారి మళ్లించే బంకులపై కఠిన చర్యలు తీసుకోవాలి:

**అమరావతి, ఏప్రిల్ 28:** బల్క్ పద్ధతిలో డీజిల్, పెట్రోల్?ను పక్కదోవ పట్టించే అవుట్ లెట్లపై కఠిన చర్యలు తీసు కోవడానికి వెనకాడవద్దని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదే శించారు. పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు ఉన్నా సరే లేవని వాహనదారులకు చెబుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచిం చారు. రాష్ట్రంలో ఇంధన పరిస్థితిపై ఆయన ఉన్నతాధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వినియోగదారుల సేవా కేంద్రం టోల్ ఫ్రీ నెంబర్ 1967కు వస్తు న్న ఫిర్యాదుల్లో ఎక్కువగా పెట్రోల్ బంకులు కావాలని ఇంధనం ఇవ్వడం లేదని వస్తున్నా యని, దీనిపై ఆయా జిల్లాల వారీగా రిపోర్టు లను పరిశీలించి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి నాదెండ్ల సూచించారు. రాష్ట్రంలో పెట్రోల్ బంకుల మూసివేతలు క్రమంగా తగ్గుతున్నాయని



ఆయిల్ కంపెనీ నుంచి డిస్పాచ్?లు చాలా వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. వస్తున్న లోడ్లు వాహనదారులకు పూర్తిస్థాయిలో అందేలా చొరవ తీసుకోవాలని అన్నారు. అవుట్?లెట్లు ఈ సమయంలో ఇంధనాన్ని పక్కదోవ పట్టించాలని చూస్తే మాత్రం ఉపేక్షించవద్దని అధికారులకు మంత్రి సూచించారు. ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి నాదెండ్ల సూచించారు. ఆక్వా రైతులు కీలక సమయంలో ఉన్నారన్న మంత్రి వారికి ఎట్టి పరిస్థితుల్లో ఇంధన కొరత రానివ్వద్దని అన్నారు. రబీ పంట కోతలకు కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన విధంగా వారికి ఆయిల్ అందేలా చూడాలని చెప్పారు. దీనికి వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయం చేసుకొని బాధ్యత తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సరఫరా సమస్యలకు తోడు, ప్రజల్లో నెలకొన్న భయాందోళన దృష్ట్యా రాష్ట్రంలో నెలకఆదేశించారు. సరఫరా సమస్యలకు ొన్న ఇంధన కొరత అదుపులోకి వస్తోందని మంత్రి అన్నారు. బంకుల్లో రేషన్ పద్ధతి కొనసాగించాలి: యంత్రాంగం నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం అభినందనీయమని మంత్రి నాదెండ్ల కొనియాడారు. కీలకమైన సమయంలో పెట్రోల్ బంకుల్లో రేషన్ పద్ధతిని ప్రవేశపెట్టడం మంచి ఫలితాలను ఇచ్చిందని తెలిపారు. ప్రజలు కూడా దీనికి తగిన విధంగా స్పందించారని అన్నారు. వారి నుంచి కూడా రేషన్ పద్ధతి మీద మంచి స్పందన రావడం శుభ సూచకమని ఇదే విధానాన్ని పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు కొనసాగించాలని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది వచ్చినా ఉన్నతాధికారులు వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చూసుకోవాలని మంత్రి అన్నారు. సోషల్ మీడియాలో అనవసరమైన పుకార్లు వ్యాప్తి చేసే వారిపై నిఘా ఉంచాలని కృత్రిమ కొరతం సృష్టించే వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంత్రి నాదెండ్ల అధికారులను ఆదేశించారు. పరిస్థితి పూర్తిస్థాయిలో అదుపులోకి వచ్చేవరకు నిరంతర సమీక్ష, సమన్వయం అనేది అవసరమని తెలిపారు. టెలికాన్ఫరెన్స్‌లో పౌరసరఫరాల శాఖ కమిషనర్ కన్నబాబు పాల్గొన్నారు.


## మతం మారితే ఎస్సీ హోదా పోతుంది - పాస్టర్ కుల ధ్రువపత్రాన్ని రద్దు చేయండి: హైకోర్టు ఆదేశం

**అమరావతి, ఏప్రిల్ 28:** పాస్టర్ చింతాడ ఆనంద్ మోసపూరితంగా పొందిన ఎస్సీ సర్టిఫికేట్‌ను రద్దు చేసేలా అధికా రులను ఆదేశించాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ కేసులో బాధితుడు అక్కల రామిరెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యంపై ఏపీ హైకోర్టు స్పందించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి, బాపట్ల జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్, పిట్లలవానిపాలెం తహశీల్దార్‌కు నోటీసులు జారీ చేసింది. విచారణను జూన్ 18కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ ఇటీవల ఈమేరకు ఉత్తర్వులు ఇచ్చారు. క్రైస్తవ మతంలోకి మారిన పాస్టర్ చింతాడ ఆనంద్ బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన అక్కల రామిరెడ్డి, మరికొందరిపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద ఫిర్యాదు చేయగా చందోలు పోలీసులు 2021లో కేసు నమోదు చేశారు.




తమ స్థలాన్ని ఆక్రమించి అందులో చర్చి నిర్మించిన నేపథ్యంలో ప్రశ్నించినందుకు వైఎస్సార్సీపీ నేతల ప్రోద్బలంతో పాస్టర్ ఆనంద్ తనతోపాటు తన కుటుంబ సభ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద తప్పుడు కేసు పెట్టారని ఈ కేసును కొట్టేయాలని కోరుతూ రామిరెడ్డి తదితరులు 2022లో హైకోర్టును ఆశ్రయించారు. మతం మారితే ఎస్సీ హోదా పోతుంది: ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు క్రైస్తవంలోకి మారిన రోజే ఎస్సీ హోదా కోల్పోతారని, పాస్టర్ ఆనంద్ ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని తీర్పు ఇచ్చింది. పాస్టర్ ఫిర్యాదుతో పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేస్తూ 2025 ఏప్రిల్ 30న తీర్పు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై పాస్టర్ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా అక్కడ ఆయనకు ఎదురుదెబ్బ తగిలింది. హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనం మతం మారితే ఎస్సీ హోదా పోతుందని, క్రైస్తవాన్ని స్వీకరించిన వారు ఎస్సీల కిందకు రారని స్పష్టం చేస్తూ ఈ ఏడాది మార్చి 24న తీర్పు ఇచ్చింది. హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పుల నేపథ్యంలో తప్పుడు మార్గంలో పాస్టర్ ఆనంద్ పొందిన ఎస్సీ ధ్రువపత్రాన్ని రద్దు చేయాని, చట్ట ప్రకారం ఆయనపై చర్యలు తీసుకోవాలని, ఎస్సీ ధ్రువపత్రంతో మోసపూరితంగా పొందిన ప్రభుత్వ ప్రయోజనాల సొమ్మును రాబట్టాలని, ఆయనకు ప్రభుత్వ ప్రయోజనాలను సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్‌కు వినతి సమర్పించినా చర్యలు లేవని పిటిషనర్ తరఫున న్యాయవాది ముదునూరి పృథ్వీరాజు వాదనలు వినిపించారు . ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న ప్రతివాదులను ఆదేశిస్తూ విచారణను జూన్ 18కి వాయిదా వేశారు.

## ప్రైవేట్ కాలేజీ కోసం రోడ్డు నిర్మాణం




**అమరావతి, ఏప్రిల్ 28:** కడప జిల్లా ప్రొద్దుటూరులో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఓ ప్రైవేట్ కాలేజీ కోసం.. లే అవుట్‌లో ప్రభుత్వ నిధులతో రహదారి వేశారు. దీనిపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారంటూ.. సీఐడీ విచారణకు హైకోర్టు ఆదేశించింది. ఈ అంశంపై కోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో ఏపీ హైకోర్టు పైవిధంగా స్పందించింది. తమ అనుమతి లేకుండా రహదారి వేశారంటూ లే అవుట్‌లోని పలువురు భూ యజమానులు హైకోర్టును గతంలో ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపి నివేదిక అందించాలంటూ జిల్లా కలెక్టర్‌ను హైకోర్టు ఆదేశించింది. రహదారి వేసే సమయంలో ఎవరూ అభ్యంతరం చెప్పలేదని.. కానీ ప్రైవేట్ భూముల్లో భూ సేకరణ చేయకుండానే ఈ రోడ్డు వేశారంటూ కోర్టుకు జిల్లా కలెక్టర్ నివేదిక అందజేశారు. రోడ్డు నిర్మాణం వల్ల ప్రభుత్వ ధనం దుర్వినియోగమైందని కోర్టు స్పష్టం చేసింది. దీనికి ఆ సమయంలో ఉన్న అధికారులు, కౌన్సిల్ చైర్మన్‌తో పాటు సభ్యులు కారణమయ్యారని స్పష్టం చేసింది. ప్రభుత్వ ధనం దుర్వినియోగం కావడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై సీఐడీ విచారణ చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది. 2021లో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ లే అవుట్‌లో రహదారి నిర్మాణం జరిగినట్లు తెలుస్తోంది.


Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

# కొన్ని బంకుల్లోనే పెట్రోల్, డీజిల్ నిల్వలు - బారులుతీరిన వాహనాలు




హైదరాబాద్ :రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల పెట్రోల్, డీజిల్ కొరత నెలకొంది. హైదరాబాద్ లోని పలు బంకుల్లో మూడో రోజూ నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. పెట్రోల్ ఉన్న బంకుల ముందు వాహనాలు బారులు తీరుతున్నాయి. చంపాపేట్, ఐఎస్ సదన్‌లో పెట్రోల్ బంకుల ముందు వాహనదారులు ఆందోళనకు దిగారు. గంటల తరబడి క్యూలో ఉండాల్సి వస్తోందని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు పెట్రోల్ బంకుల వద్ద వాహనాలు రోడ్లపై నిలవడంతో ట్రాఫిక్‌జామ్ ఏర్పడుతోం ది. బంకుల వద్ద ఎలాంటి గొడవలు జరగ కుండా ఉండేందుకు కొన్నిచోట్ల పోలీసులు బం దోబస్తు ఏర్పాటు చేశారు. వాహనదారులు బాటిల్స్, క్యాన్సలలో ఇంధనం నింపుకోకుండా పహారా కాస్తున్నారు.పరిమిత స్థాయిలోనే పెట్రోల్ : సంగారెడ్డి జిల్లాలో మొత్తం 193 బంకులు ఉన్నాయి. అందులో ఎక్కువ శాతం బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. డీజిల్ ఎక్కడా దొరకడం లేదని, కొన్ని బంకుల్లో మాత్రమే అదీనూ పరిమిత స్థాయిలోనే పెట్రోల్ లభిస్తుందని వాహనదారులు చెబుతున్నారు. బండి చక్రం నడిస్తేనే తమ బతుకు చక్రం సాగుతుందని వారు చెబుతున్నారు.కొరతగా ఉందన్న ప్రచారం : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణం లోని పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ కొరత గా ఉందన్న ప్రచారంతో వాహనదారులు క్యూ లైన్లు కడుతున్నారు. పెట్రోల్, డీజిల్ దొరకడం లేదన్న వదంతులతో బంకుల్లో వాహనాలతో బారులు తీరిన వాహనదారులు, పెద్ద డబ్బాల్లో పెట్రోల్, డీజిల్ తీసుకెళ్తున్నారు. కొరత లేకుండా పెట్రోల్, డీజిల్ అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మరోవైపు బంకుల్లో పెట్రోల్, డీజిల్ అయిపోగానే, సరిపడా స్టాక్ బంకులకు వస్తోందని నిర్వాహకులు చెబుతున్నారు. వాహనదారులు వదంతులను నమ్మి బంకుల్లో బారులు తీరి, పెద్ద డబ్బాల్లో పెట్రోల్, డీజిల్ తీసుకెళ్లవద్దని సూచిస్తున్నారు.స్టాక్ ఉన్నప్పటికీ పంపిణీ చేయని పరిస్థితి : మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా పెట్రోల్, డీజిలల కోసం రైతులు, వాహనదారులు బంకుల ముందు బారులు తీరుతున్నారు. మహబూబాబాద్ పట్టణంలోని ఇల్లందు రోడ్డులో పెట్రోల్ బంకులో స్టాక్ ఉన్నప్పటికీ పంపిణీ చేయడం లేదంటూ బంక్ ఎదుట రహదారిపై వాహనదారులు, రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ ఆందోళనతో మహబూబాబాద్ఇ-ల్లందు ప్రధాన రహదారిపై ఇరువైపుల కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ఈ ప్రాంతంలో రాకపోకలు స్తంభించాయి. విషయం తెలుసుకున్న సీఐలు అంజలి, మహేం దర్ రెడ్డి సిబ్బందితో పెట్రోల్ బంక్ వద్దకు చేరుకొని అందరికీ నచ్చచెప్పి రాస్తారోకోను విరమింపచేశారు. అర్ధరాత్రి దాటినా బంకుల ముందు క్యూ లైన్‌లే దర్శనమిచ్చాయి. ఎక్కడికక్కడే నిలిచిపోయిన ప్రజా రవాణా : పెట్రోల్, డీజిల్ స్టాక్ లేకపోవడంతో ప్రజా రవాణా వ్యవ స్థ వాహనాలు, సరకు రవాణా వాహనాలు, వ్యవసాయ, వాణిజ్య యంత్రాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం పెట్రోల్, డీజిల్ ఎప్పుడు వస్తుందో చెప్పేవారే కరవయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వాహనదారులు అయోమయంలో పడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంకులో డీజిల్ అందుబాటులో ఉన్నప్పటికీ పంపిణీ చేయడం లేదని అంటున్నారు. గంటల తరబడి డీజిల్ కోసం బంకు ఎదుట నిరీక్షిస్తున్నామని చెబుతున్నారు.హార్వెస్టర్లకు డీజిల్ దొరకక రైతుల ఇబ్బందులు : పలు ప్రాంతాల్లో బంకు నిర్వాహకులు తాళం వేసుకొని వెళ్లిపోయారని వాపోయారు. వరి, మొక్క జొన్న కోతలు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో కోత యంత్రాలకు (హార్వెస్టర్స్) డీజిల్ దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణంలో మార్పులు చోటు చేసుకొని వర్షాలు పడితే కల్లాల్లో ఉన్న పంటలు మొలకెత్తే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డీజిల్ పంపిణీ చేయాలని కోరుతున్నారు. లేదంటే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నారు. జిల్లా సివిల్ సప్లై అధికారులు మాత్రం జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని, ఎవరూ ఆందోళన చెందొద్దని చెప్పడం గమనార్హం.ఇంధన కొరత లేదు : రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వలు, సరఫరా సమృద్ధిగా ఉన్నట్లు పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. డిమాండ్‌కు మించి సరఫరా చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. నిన్న డిమాండుకు మించి పెట్రోల్, డీజిలలను 29 వేల 939 కిలో లీటర్లు సరఫరా చేశామన్నారు. సగటున రోజుకు 5,883 కిలో లీటర్లు పెట్రోల్, 7,348 కిలో లీటర్ల డీజిల్‌కు డిమాండ్ ఉంటుందన్నారు. కానీ నిన్న మాత్రం 11,490 కిలో లీటర్లు పెట్రోల్, 18,449 కిలో లీటర్లు డీజిల్?ను వాహనదారులకు సరఫరా చేసినట్లు వెల్లడించారు. సరఫరాపై క్షేత్ర స్థాయి అధికారులు, పెట్రోల్ కంపెనీల ప్రతినిధులతో తరచూ సమీక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెట్రోల్, డీజిల్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను వాహనదారుల నమ్మొద్దన్ని ఆయన కోరారు. అపోహలతో పెట్రోల్, డీజిల్‌ను అవసరానికి మించి నిల్వ చేసుకోవద్దని వినియోగదారులకు పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సూచించారు.

# పెద్దమనుషులతో సెటిల్‌మెంట్ ఆఫర్.. అషురెడ్డి ఆడియో వైరల్





హైదరాబాద్, ఏప్రిల్ 28 : బిగ్‌బాస్ ఫేమ్, ప్రముఖ సినీనటి అషురెడ్డి వివాదంలో సంచలన మలుపులు చోటుచేసుకుంటున్నాయి. పెళ్లి పేరుతో రూ. 9.83 కోట్ల మోసం చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటుంది. ఈ కేసులో బాధితుడు ధర్మేంద్రకు అషురెడ్డి పంపిన ఆడియో మెసేజ్‌లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాయిస్ రికార్డ్‌లో ఏం ఉందంటే..?బయటపడ్డ ఆడియో ఆధారంగా అషురెడ్డి పలు డిమాండ్లు పెట్టినట్లు తెలుస్తోంది. తన తరఫున జ్యోతిష్యుడు వేణుస్వామి, సీరియల్ నటి ప్రవీణా అక్క వస్తారని.. అందరం కలిసి కూర్చుని సెటిల్ చేసుకుందామని అషురెడ్డి ప్రతిపాదించినట్లు సమాచారం.రూ. 1.5 కోట్ల సెటిల్‌మెంట్.. 'నాకు మే నెల వరకు సమయం ఇస్తే రూ. 1.5 కోట్లు సెటిల్ చేస్తాను. ప్రస్తుతానికి మే నెలే నాకు టార్గెట్‌గా కనిపిస్తోంది. మిగిలిన డబ్బును నేను జీవితంలో స్థిరపడిన తర్వాత తిరిగి ఇస్తాను' అని ఆమె పేర్కొన్నట్లు ఆడియోలో ఉంది. ఈ వివాదంలోకి తన తల్లిని, సోదరిని (దివ్యారెడ్డి) లాగవద్దని, కేవలం తనతోనే మాట్లాడాలని ఆమె కోరినట్లు తెలుస్తోంది. ఎదురుదాడి.కేవలం సెటిల్‌మెంట్ మాత్రమే కాకుండా, బాధితుడిని ఆమె బెదిరించినట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. 'సెటిల్‌మెంట్‌కు ఒప్పుకోకపోతే, నీపై వేధింపుల కేసు పెడతాను. నేను నీ ముఖం చూడాలని అనుకోవడం లేదు, ఈ విషయం గురించి మాట్లాడటం ఇష్టం టంతో బాధితు డు ధర్మేంద్ర తన ఆవేదనను వ్యక్తం చేశారు. తన నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి, ఇప్పుడు కేవలం ఒక కోటి రూపాయలతో సెటిల్ చేస్తాననడం మోసమని ఆయన వాదిస్తు న్నారు. అంతేకాకుండా, డబ్బు అడిగితే రివర్స్ కేసు పెడతానని బెదిరించడం అన్యాయమని పేర్కొన్నారు.విచారణలో ఆడియో కీలకం. .ఇప్పటికే అషురెడ్డిపై పోలీసుల నాన్ బెయిలబుల్ కేసు నమోదైన నేపథ్యంలో, ఈ తాజా వాయిస్ రికార్డ్ పోలీసు విచారణలో అత్యంత కీలకంగా మారనుంది.

# మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో రోహిత్ రెడ్డికి బెయిల్



హైదరాబాద్, ఏప్రిల్ 28: మొయినాబాద్ ఫాంహౌస్ డ్రగ్స్ కేసులో తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో గత మార్చి 14న రాత్రి రోహిత్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మొత్తం ముగ్గురిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు పోలీసులు. వారిలో పైలట్ రోహిత్ రెడ్డి, ఆయన సోదరుడు రితేష్ రెడ్డి, వ్యాపారవేత్త నమిత్ శర్మ ఉన్నారు. రోహిత్ రెడ్డి తరఫున మాత్రమే న్యాయవాదులు హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు.బెయిల్ మంజూరు అవడంతో రేపు(ఏప్రిల్ 29) చంచల్‌గూడ జైలు నుంచి రోహిత్ రెడ్డి విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మార్చి 14న మొయినాబాద్ ఫాంహౌస్‌లో దాడులు చేసిన పోలీసులు.. కొకైన్, లిక్కర్ బాటిళ్లు, ఫైర్ ఆర్మ్ స్వాధీనం చేసుకున్నారు. పార్టీలో పాల్గొన్న 11 మందికి డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా.. వారిలో ఆరుగురికి డ్రగ్స్ పాజిటివ్‌గా తేలింది. ఈ కేసులో మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి.. ఒక నెలకు పైగా చంచల్‌గూడ జైలులో ఉన్నారు.

# తెలంగాణలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు మరింత ఆలస్యం




హైదరాబాద్, ఏప్రిల్ 28:తెలంగాణలో గత కొంతకాలంగా వాయిదా పడ ుతూ వస్తున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపి స్తున్నాయి. జులై నెల చివరి వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ లేనట్లేనా అనే సందేహాలు కలుగుతున్నాయి. దీంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్న ఆశావహ అభ్యర్థులంతా మరికొంత కాలం వేచి చూడాల్సిన పరిస్థితి తప్పదనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రెండు నెలల పాటు జనగణన ప్రక్రియ నిర్వహించడంతోపాటు.. ఉద్యోగుల బదిలీలు కూడా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు తమ విధుల్లో బిజీగా ఉండనున్నారు. దీంతో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పాలనాపరమైన ప్రక్రియలతోపాటు.. విద్యా సంవత్సరం మారనున్న నేపథ్యంలో జులై నెల చివరి వరకు స్థానిక ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని అర్థం అవుతోంది. మే, జూన్ నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తెలంగాణలో జనగణన ప్రక్రియను చేపట్టనుండగా.. ఈ ప్రక్రియలోనే మొత్తం అధికార యంత్రాంగం నిమగ్నం కానుంది. మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు తెలంగాణలో ఇంటింటి సర్వే నిర్వహించనుండటంతో జనగణన విధుల్లోనే అధికారులందరూ ఉండనున్నారు.మరోవైపు.. ఇప్పటికే మే 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తివేసింది. ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగుల బదిలీల ప్రక్రియ మొత్తం మే నెల అంతా కొనసాగను ంది. ఆ తర్వాత మళ్లీ జూన్ 1వ తేదీ నుంచి ఉద్యోగుల బదిలీలపై నిషేధం అమల్లోకి రానుంది. అయితే ఆ లోపు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ అసాధ్యమని స్పష్టం అవుతోంది. అదే సమయంలో జూన్ నెలలో రాష్ట్రంలో స్కూళ్లు తిరిగి ప్రారంభం కానున్నాయి. అడ్మిషన్ల వంటి కార్యక్రమాలపై రాష్ట్ర విద్యా శాఖ ప్రత్యేక దృష్టి పెట్టనుంది. ఇక ఉపాధ్యాయులు కూడా అడ్మిషన్ పనుల్లో బిజీగా ఉండటం వల్ల స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిబ్బంది కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.మరోవైపు.. ఇప్పటికే ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించింది. ఈ ఎన్నికలు పూర్తి అయిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారనే ప్రచారం జరిగింది. దీంతో ఆశావహుల్లో ఉత్సాహం పెరిగింది. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు కులగణన లేదా తాజా జనగణన లెక్కలను ప్రామాణికంగా తీసుకోవాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ జనగణన ప్రక్రియ ముగియకుండా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలా వద్దా అని రాష్ట్ర ప్రభుత్వం అయోమయంలో పడింది.ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్న వివరాల ప్రకారం.. జూలై నెల చివరి నాటికి రాష్ట్రంలో జనగణన సర్వేతో పాటు ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్ల ప్రక్రియ కూడా ఒక కొలిక్కి వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఆ తర్వాత ఆగస్ట్ లేదా సెప్టెంబర్ నెలల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే అప్పటి వరకు స్పెషల్ ఆఫీసర్ల పాలనలోనే మండల పరిషత్, జిల్లా పరిషత్‌లు కొనసాగనున్నాయి.

# మహాలింగాపురంలో కూలిన భారీ క్రేన్లు - ఐదుగురి మృతి, 12 మందికి గాయాలు



శంకర్‌పల్లి:సొంత ఊరి నుంచి పొట్టకూటి కోసం నగరానికొచ్చారు. ప్రమాదం రూపంలో వచ్చిన మృత్యువు ఐదుగురి ప్రాణాలు బలి తీసుకొని వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది. ఈ ఘటన హైదరాబాద్? శివారులోని శంకర్‌పల్లి మండలంలో జరిగింది. చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్, ఆర్డీవో పార్థసింహారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, మహాలింగాపురం గ్రామ పరిధిలో ఎన్‌సీసీ సంస్థ పైవంతెనలు, రైలు ప్లాట్‌ఫాంలు, రైళ్లలో ఉపయోగించే ఐరన్ షీట్లను తయారు చేస్తోంది. వాటిని క్రేన్ల ద్వారా వాహనాల్లో లోడు చేసి పంపిస్తోంది.ఈదురు గాలుల వల్ల ఢీ కొట్టిన క్రేన్లు : ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం ఈదురు గాలులు, వర్షం కురుస్తుండటంతో అక్కడ పని చేస్తున్న కార్మికులు మొత్తం 17 మంది షెడ్డులోకి వెళ్లారు. ఆ సమయంలో ఈదురు గాలులకు అక్కడే ఉన్న క్రేన్లు ఒకదానికొకటి ఢీకొని షెడ్డు మీద కుప్పకూలాయి. దీంతో లోపల ఉన్న కార్మికులు షెడ్డులో ఇరుక్కుపోయి హాహాకారాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కార్మికులను బయటకు తీసి శంకర్‌పల్లి, చేవెళ్ల ఆసుపత్రులకు తరలించారు.ఈ ప్రమాదంలో చిక్కుకున్న వారిలో ముగ్గురు మార్గం మధ్యలోనే మృతి చెందగా, మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. మృతులు ముఖేశ్, నాగేంద్ర మాథుర్ (ఝార్ఖండ్), అలీ హుస్సేన్, సాజిన్ (బిహార్), సోను (ఉత్తర్‌ప్రదేశ్)గా పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుల కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు డీసీపీ యోగేశ్? గౌతమ్? పేర్కొన్నారు.పరిహారం ప్రకటన : ప్రమాదంలో చనిపోయిన 5 మంది కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు, గాయపడ్డ వారికి ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున పరిహారం ఇచ్చేందుకు ఎన్‌సీసీ కంపెనీ ముందుకొచ్చింది. ఎమ్మెల్యే కాలె యాదయ్య కంపెనీ ప్రతినిధులతో చర్చించి పరిహాంచర్చించి పరిహారం వచ్చేలా చొరవం వచ్చేలా చొరవ తీసుకున్నారు. క్షతగాత్రు లను పరామర్శిం చిన మంత్రి వివేక్ : శంకర్‌పల్లిలో జరిగిన ప్రమాదం లో గాయపడిన క్షతగాత్రులను కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. సోమవారం మధ్యాహ్నం కురిసిన ఈదురు గాలులకు క్రేన్లు కూలడంతో ప్రమాదం జరిగిందన్నారు. అప్పటికే షెడ్డులో వర్షానికి తలదాచుకున్న 17 మంది కార్మికులు అందులో చిక్కుకున్నారని తెలిపారు. ఘటనా స్థలిలో ముగ్గురు మృతి చెందగా, మరో ఇద్దరు ఆసుపత్రిలో మృతి చెందారని మంత్రి అన్నారు. మృతుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం వచ్చేలా కంపెనీతో చర్చలు జరుపుతున్నామని, ప్రభుత్వం నుంచి వారికి అండగా ఉంటామన్నారు. గాయపడిన వారికి వైద్యం పూర్తయ్యే వరకు ఖర్చులను కంపెనీనే భరిస్తుందన్నారు.

# తెలంగాణలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు: స్టీఫెన్ రవీంద్ర




హైదరాబాద్, ఏప్రిల్ 28: తెలంగాణలో పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఎలాంటి కొరత లేదని పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. రాష్ట్రంలో సుమారు 70 రోజులకు సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని తెలిపారు. మంగళవారం భయంతో ప్రజలు అవసరం కంటే ఎక్కువగా పెట్రోల్, డీజిల్‌ను కొనుగోలు చేయడం వల్లే కొన్ని పెట్రోల్ బంకుల వద్ద తాత్కాలికంగా స్టాక్ అయిపోయినట్లు కనిపిస్తోందని ఆయన అన్నా రు. పెట్రోల్ బంకులు 'నో స్టాక్' బోర్డులు పెట్టినప్పటికీ, రోజువారీ అమ్మకాల కంటే ఎక్కు వగా అమ్మకాలు జరుగుతున్నట్లు మాని టరింగ్‌లో తెలుస్తోందని స్టీఫెన్ రవీంద్ర వివరించారు.బెంగాల్ ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయన్న భయంతో ప్రజలు అధిక మొత్తంలో ఇంధనం కొనుగోలు చేస్తున్నారని ఆయన చెప్పారు. గత వారం ఇండస్ట్రియల్ డీజిల్ ధరలు పెరగడంతో నష్టాలను తగ్గించుకోవడానికి వ్యాపారులు, వినియోగదారులు డీజిల్‌ను ఎక్కువగా కొనుగోలు చేస్తున్నట్లు గమనించామని ఆయన తెలిపారు. ఈ సమస్య ఈరోజు రాత్రి వరకు పూర్తిగా పరిష్కారం అవుతుందని హామీ ఇచ్చారు. ఏపీ సరిహద్దు జిల్లాల్లో పరిస్థితిని నిరంతరం మానిటరింగ్ చేస్తున్నామని పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర వెల్లడించారు.

# లొంగిపోయిన మావోయిస్టులకు తెలంగాణ పర్యాటక శాఖలో కొలువులు



హైదరాబాద్, ఏప్రిల్ 28: లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ముగింపు దశకు చేరుకున్నాయి. పర్యాటక శాఖలో గిరి దర్శక్ గైడ్ల పేరుతో వారికి ఉద్యోగాలు కల్పించింది. వారంతా భద్రాచలం, ములుగు జిల్లాల్లో విధులు నిర్వహించనున్నారు. అందుకోసం వారికి.. నెల రోజులపాటు తెలంగాణ స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో(ఎస్‌ఐబీ), పర్యాటక శాఖ సంయుక్తంగా శిక్షణ అందించాయి. ఈ శిక్షణ పూర్తి కావడంతో.. వారిని పర్యాటక శాఖలో కొలువుల్లోకి తీసుకున్నారు.దేశవ్యాప్తంగా మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. అందుకోసం'ఆపరేషన్ కగార్'ను తెరపైకి తీసుకు వచ్చింది. లొంగిపోయిన మావోయిస్టులకు నగదుతోపాటు పునరావాసం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం.. లొంగిపోయిన వారికి గిరి దర్శక్ గైడ్లుగా పర్యాటక శాఖలో ఉద్యోగాలు కల్పించింది.

# పదో తరగతి విద్యార్థులకు అలర్ట్.. ఈరోజు ఫలితాల విడుదల




హైదరాబాద్,తెలంగాణలోని లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. ఈరోజు (ఏప్రిల్ 29న) మధ్యాహ్నం 2 గంటలకు ఫలితాలను వెల్లడించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారులు పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 14న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు.. ఈ నెల 16వ తేదీతో విజయవంతంగా ముగిశాయి. సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. యుద్ధప్రాతిపదికన మూల్యాంకన (వాల్యుయేషన్) ప్రక్రియను చేపట్టింది. ఈ నెల 23వ తేదీ నాటికే జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తి చేశారు. దీంతో ఫలితాలను అనుకున్న సమయం కంటే ముందే విడుదల చేయాలని అధికారులు నిర్ణయించారు. వాస్తవానికి మే మొదటి వారంలో ఫలితాలు విడుదల చేయాలని భావించారు. కానీ విద్యార్థులపై ఒత్తిడి తగ్గించడంతోపాటు.. ఇంటర్, పాలిటెక్నిక్ లాంటి కోర్సుల్లో ప్రవేశాలకు వీలుగా ఈ నెల 29నే ఫలితాలను విడుదల చేస్తున్నారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా సానుకూల స్పందన వచ్చింది.ఈ ఏడాది పదో తరగతి ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు అధికారికంగా విడుదల చేయనున్నారు. హైదరాబాద్‌లోని ఎస్‌సీఈఆర్‌టీ ప్రాంగణంలో ఉన్న గోదావరి ఆడిటోరియంలో టెన్త్ ఫలితాలను వెల్లడిస్తారు. ఇప్పటికే మార్కుల నమోదు, సాంకేతిక తనిఖీలు పూర్తి కావచ్చా యని, విద్యార్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్లలో చూసుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని విద్యాశాఖ తెలిపింది. ఫలితాల విడుదల తేదీపై స్పష్టత రావడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల నిరీక్షణకు తెరపడనుంది.బీఎస్ఈ తెలంగాణ, మన బడి వెబ్‌సైట్ల ద్వారా టెన్త్ రిజల్ట్స్ తెలుసుకోవచ్చు. అలాగే 809695 8096 అనే నెంబర్‌కు హాయ్ అని వాట్సాప్ మెసేజ్ పెట్టి కూడా పదో.గత ఏడాది ఉత్తీర్ణత శాతం ఇలా.2025లో తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 91 శాతానికిపై ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు అత్యధికంగా 93.23 శాతం ఉత్తీర్ణులు కాగా.. బాలుర ఉత్తీర్ణతా శాతం 89.42 శాతంగా నమోదైంది. గత ఏడాది నిర్మల్ జిల్లాలో అత్యధిక ఉత్తీర్ణతా శాతం నమోదైంది.ప్రయివేట్ విద్యార్థులే ఎక్కువ..

# బాలల రక్షణ, భద్రత, పై అవగాహన

**- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
**- మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు..**
**- అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు**

**పరిగి టౌన్ ఏప్రిల్ 29 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా 99 రోజుల కార్యాచరణ ప్రణా ళిక లో భాగంగా వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, సైబర్ నేరగాళ్ల పట్ల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన షీటీం కళ బృందం వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని బాలసధనంలో బాలల రక్షణ, భద్రత, విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదకద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార ్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి షీటీం ఇన్చార్జి నర్సింలు, మాట్లాడుతూ... విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడుతున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంతం,టైమ్? ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

**- బాల్య వివాహాలు నేరం**




చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు గురవుతారు. బాల్య వివాహాలతో చదువు ఆగిపోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయస్సులో ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

**- మత్తు పదార్థాలు హానికరం**

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పొరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంజిత, షీ టీం కళాబృందం, సభ్యులు సావిత్రి, శోభా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైల్ ను సందర్శించిన న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ రాధిక



**పరిగి టౌన్ ఏప్రిల్ 29 :** క్షణికావేశంతో చేసిన తప్పుల వల్లే జైలు పాలు అవుతున్నారని వికారాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సెక్రటరీ ఎ. రాధిక, అన్నారు. మంగళవారం ఆమె పరిగి సబ్ జైలును సందర్శించి ఖైదీల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జైల్లో ఖైదీల రోజువారీ దినచర్య, వసతుల గురించి జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్, జడ్జి, కి వివరించారు. జైలు పరిసరాలు, బ్యారక్ ల నిర్వహణ, ఖైదీల ఆహార పదార్థాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జడ్జి, ఖైదీలనిద్దేశించి మాట్లాడుతూ క్షనికావేశంలో చేసిన తప్పుల వలన మీరే కాకుండా మీ కుటుంబ సభ్యులు కుడా క్షోభ పడతారని మొదటిసారి చేసిన తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. జైలు నుండి విడుదల అయిన తర్వాత రెండవసారి జైలుకు రాకుండా సత్ప్రవర్తనతో సమాజంలో మెలగాలని కుటుంబం పైన భాద్యతతో వ్యవరించాలన్నారు. ఆర్థిక స్థోమత లేని పేద ఖైదీలకు జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచితంగా డిఫెన్స్ లాయర్ ను ఇవ్వడం బెయిల్ మంజూరు చేయించడం జరుగుతుందన్నారు. లాయర్ ను పెట్టుకునే ఆర్థిక స్థోమత లేని ఖైదీలు జిల్లా న్యాయ సేవా సంస్థ సేవలను ఉచితంగా పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ డిఫెన్స్ లాయర్స్ వెంకటేష్, శ్రీనివాస్, గౌస్ పాషా, జైలు సిబ్బంది విశ్వనాథరావు, హరికృష్ణ పాల్గొన్నారు.

# పేద రైతుల భూముల జోలికొస్తే ఊరుకునేది లేదు

**- కార్మికులు, కూలీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**
**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**పరిగి టౌన్ ఏప్రిల్ 29 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చేందుకు పేదల భూములను లాక్కొంటోందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిగా మరిచిపోయి, ఇప్పుడు రైతులపై బుల్డోజర్ పాలన కొనసాగిస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా వెంటనే భూమ్ నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయకపోతే కాంగ్రెస్ రేవంత్ వానికి ప్రతిఘటన తప్పదని హెచ్చరించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మంగళవారం జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఎం. వెంకటయ్య అధ్యక్షతన పరిగి పట్టణంలో సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. వెంకట్ రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వంపై విమర్శిస్తూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను అదుపులో పెట్టడంలో పూర్తిగా విఫలమైందని, కార్పొరేట్ ప్రయోజనాల కోసం ప్రజలపై భారాన్ని మోపుతోందని విమర్శించారు. ధరల పెరుగుదల వల్ల పేద, మధ్యతరగతి ప్రజలు జీవన వ్యయ భారంతో నలిగిపోతున్నారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు---ఉపాధి, రైతు సంక్షేమం, పేదలకు భూముల పంపిణీ వంటి అంశాలలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తీవ్రంగా మండిపడ్డారు. ప్రజల నమ్మకాన్ని ద్రోహం చేసిన ప్రభుత్వం వెంటనే తన విధానాలను మార్చుకోవాలని హెచ్చరించారు.



**- అభివృద్ధి పేరుతో పేదల భూములు లాక్కుంటారా..**

కార్పొరేట్ సంస్థలతో కుమ్మక్కై అభివృద్ధి పేరుతో పేదల భూములు లాక్కుంటారా.. అక్రమంగా భూములు లాక్కుం టామ ంటే ఊరుకునేది లేదంటూ హెచ్చరించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మంగళవారంపరిగి మండలం రాపోల్, కాళపూర్ గ్రామాలను సందర్శించి ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో 1197 ఎకరాలు భూములు కోల్పోతున్న రైతులను నాయకులు కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతుల అనుమతి లేకుండా, సరైన పరిహారం లేకుండా భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ప్రభుత్వ దౌర్జన్యానికి నిదర్శనమని తీవ్రంగా ఖండించారు.ఇండస్ట్రియల్ కారిడార్ పేరుతో భూముల స్వాధీనం తక్షణమే నిలిపి వేయాలి.. భూములు కోల్పోయిన రైతులకు తగిన పరిహారం, పునరావాసం కల్పించాలి.. రైతుల అనుమతి లేకుం డా ఎలాంటి భూమి సేకరణ చేయకూడదు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి
ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి. పేదలకు భూముల పంపిణీ కార్యక్రమాన్ని పారదర్శకంగా చేపట్టాలి.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్, కే శ్రీనివాస్, బుస్సా చంద్రయ్య, నరసమ్మ రామకృష్ణ, మంగమ్మ, సుదర్శన్, సతీష్, గోపాల్ రెడ్డి,వీరన్న, హబీబ్, సత్తయ్య ,రఘు ంరాం, నర్సింలు వెంకటయ్య, మహిపాల్ రెడ్డి సత్తయ్య, సుశీల తదితరులు పాల్గొన్నారు.


# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

**- అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు**
**- కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్**



**కుల్కచర్ల ఏప్రిల్ 29 :** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఓ ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి సీజ్ చేసిన కుల్కచర్ల పోలీసులు, ఈ అక్రమ రవాణా, కు సంబంధించి ఎస్సై రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్, జిల్లా మహమ్మదాబాద్ మండలం గార్దిర్యాల్ గ్రామానికి చెందిన జిలకరపంపు మధు, అనే యువకుడు మంగళవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అనంతసాగర్, గ్రామ సమీపంలోని వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచార అందుకున్న పోలీసులు, వెంటనే ఘటన స్థలానికి చేరుకొని వాగు నుంచి టిఎస్ 07 ఎఫ్జె 8353 నంబర్ గల ట్రాక్టర్లో ఇసుక తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. ట్రాక్టర్ యాజమానిపై కేసు నమోదు చేసి ఇసుక ట్రాక్టర్ ను సీజ్ చేసినట్టు ఎస్ఐ రమేష్ కుమార్, తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా సరే అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఏయే స్నాక్స్‌ను తింటే ఎంత దూరం వాకింగ్ చేయాలి.. లెక్క నిర్ణయించుకోకపోతే కష్టమే..



జంక్ ఫుడ్ అంటే ఇష్టం లేని వారు ఉండరనే చెప్పవచ్చు. జంక్ ఫుడ్ ను ఇష్టపడకుండా ఉండడం కష్టంగానే ఉంటుంది. సమోసా, వడా పావ్, మోమోస్ వంటి రుచికరమైన పదార్థాలు ఆకర్షణీయంగా కనిపిస్తాయి. అయితే వీటిని తినడం వల్ల శరీరంపై పడే ప్రభావాన్ని అర్థం చేసుకుని సమతుల్యం పాటించడం చాలా ముఖ్యమని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. పోషకాహార నిపుణుల ప్రకారం, భోజనం తినడం కేవలం కొన్ని నిమిషాల్లో ముగిసిపోతుంది. కానీ ఆ ఆహారం వల్ల వచ్చే కాలరీల ప్రభావం శరీరంలో గంటల తరబడి కొనసాగుతుంది. ముఖ్యంగా దేశంలో చాలా మంది రోజుకు 5వేల అడుగులు కూడా నడవడం లేదు. అయితే స్నాక్స్ తిన్నప్పటికీ తినే ఆహారాలకు అనుగుణంగా శారీరక శ్రమ ఉంటే ఆరోగ్యంపై పడే దుష్ప్రభావాలను అడ్డుకోవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.ఒక సమోసా తింటే 6వేల అడుగులు నడవాలి..అందరూ ఎంతో ఇష్టంగా తినే సమోసా గురించి చెప్పాలంటే, ఒక సమోసాలో సుమారు 262 కాలరీలు ఉంటాయి. వీటిని ఖర్చు చేయాలంటే దాదాపు 6వేల అడుగులు నడవాలి, అంటే సుమారు ఒక గంట సమయం పడుతుంది. అలాగే వడా పావ్‌లో సుమారు 320 కాలరీలు ఉండగా, వాటిని బర్న్ చేయడానికి సుమారు 70 నిమిషాలు లేదా 7వేల అడుగులు నడవాల్సి ఉంటుంది. మోమోస్ కూడా తేలికగా కనిపించినా, ఒక ప్లేట్‌లో దాదాపు 360 కాలరీలు ఉంటాయి. వీటిని తగ్గించాలంటే 7,500 అడుగులు లేదా సుమారు 75 నిమిషాల శారీరక శ్రమ అవసరం. పానీ పూరీలో సుమారు 200 కాలరీలు ఉండగా, వీటిని బర్న్ చేయడానికి 40 నిమిషాలు లేదా 4వేల అడుగులు నడవాలి.ఆహారాలను తినండి, క్యాలరీలను ఖర్చు చేయండి..అలాగే అలూ బర్గర్‌లో దాదాపు 450 కాలరీలు ఉంటాయి. వీటిని ఖర్చు చేయాలంటే 1.5 గంటల పాటు శారీరక శ్రమ అవసరం. చోళే భటూరే అయితే ఇంకా ఎక్కువ. సుమారు 600 కాలరీలు ఉండి, వాటిని పూర్తిగా బర్న్ చేయడానికి దాదాపు 2 గంటలు లేదా 12వేల అడుగులు నడవాల్సి ఉంటుంది. ఇక సాధారణ పరిమాణంలో ఉన్న పిజ్జా అయితే, దాని క్యాలరీలను ఖర్చు చేయడానికి రోజులో సగం సమయం వరకు శారీరక శ్రమ అవసరం అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే ఈ ఆహారాలను పూర్తిగా మానేయాలని కాదు, కానీ అవి శరీరంపై చూపే ప్రభావాన్ని తెలుసుకుని నిర్ణయం తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. సమోసా తినాలనిపిస్తే తినండి. కానీ దాన్ని తినడం వల్ల వచ్చే క్యాలరీలను ఎలా కరిగించాలో కూడా ఆలోచించండి.. అని వారు సూచిస్తున్నారు.

# మున్సిపల్ సమావేశంలో సమస్యలపై అధికారులను నిలదీసిన కౌన్సిలర్ లు




**ఇల్లందు న్యూస్:-** ఇల్లందు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ అధ్యక్షతన మంగళవారం మున్సిపల్ సమావేశ మంది రంలో జరిగింది. ఈ సమావేశంలో 22వ వార్డు కౌన్సిలర్ కోర్లపాటి శివకిరణ్, 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య, నాలుగో వార్డ్ కౌన్సిలర్ కుష్బూ మున్నా, పదో వార్డు కౌన్సిలర్ మెరుగు కార్తీక్, 24 వ వార్డు కౌన్సిలర్ శనిగారపు శృతి, 12వ వార్డు కౌన్సిలర్ రంప రమ్య, మూడోవార్డు కౌన్సిలర్ అజ్మీర వంశీ, ఏడవ వార్డు కౌన్సిలర్ గోపగాని రాజు తదితర కౌన్సిలర్లు పట్టణ ప్రజలను వెంటాడుతున్న ప్రధాన సమస్యలపై ఘాటుగా మున్సిపల్ అధికారులను నిలదీశారు.గత ఏడాది కాలంలో మరణించిన ఐదుగురు మున్సిపల్ కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలు ఇప్పటికీ ఎందుకు చెల్లించలేదని అధికారులను ప్రశ్నించారు. వారి కుటుంబాలు ఆర్థికంగా కుంగిపోతుంటే మున్సిపల్ సంబంధిత అధికారులు ఎందుకు స్పందించ డంలే దని ప్రశ్నించారు . బాధిత కుటుంబాలకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదే సందర్భంలో పట్టణంలోని 105 మంది కార్మికుల పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలు జమ కాక పోవడం ఏమిటని ప్రశ్నిస్తూ ఈ నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని మండిపడ్డారు.అక్రమంగా కొనసా గుతున్న పంపు కనెక్షన్లపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నిస్తూ వాటిని క్రమబద్ధీకరించి నీటి సదుపాయం కల్పిస్తే మున్సిపల్కు ఆదాయం పెరుగుతుందని సభ్యులు సూచించారు.ఇదే సమయంలో గత రెండు సంవ



త్సరాల్లో నిర్వహించిన ఇంటి పన్నుకు సంబంధించిన సర్వేల్లో 60 శాతం వరకు లోపాలు ఉన్నాయంటే అది అధికారుల వైఫల్యం కాదా అని నిలదీసారు.వెంటనే సర్వేలను సరిచేసి మున్సిపల్ ఆదాయాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 19 నుంచి 24 వార్డుల్లో ఎండాకాలంలో తీవ్ర నీటి కొరత నెలకొన్నా పట్టించుకోవడంలేదని విమర్శిస్తూ ముఖ్యంగా 22వ వార్డులో ట్యాంక్ నిర్మించినప్పటికీ ప్రజలకు నీరు అందక మహిళలు ఇబ్బందులు పడుతున్నారని దానిపై తక్షణ చర్యలు తీసుకో వాలని గట్టిగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇల్లందు మున్సిపల్ చైర్పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ మాట్లాడుతూ సభ్యులు సూచించిన సమస్యలను మళ్ళీ జరగబోయే మున్సిపల్ సమావేశంలోపు పరిష్కరించి చూపాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ను, సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. మరణించిన కార్మికుల ఆర్థిక సమస్యల విషయంలో క్లియర్ చేసి వారి కుటుంబాలకు యుద్ధ ప్రాతిపదికన అందించాలని కమిషనర్ను చైర్ పర్సన్ కోరారు. మరణించిన సభ్యుల కుటుంబాల నుండి ఇవ్వాల్సిన ఉద్యోగాలు ఏదైతే ఉందో మున్సిపాలిటీకి ఇంకా కార్మికులు కావలసి ఉన్నాయి కనుక వాటి విషయంలో మరణించిన వారి కుటుంబాల నుండి ఉద్యోగాలు ఇవ్వాలని కమిషనర్ను చైర్పర్సన్ కోరుతూ ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టి కూడా తాను తీసుకుపోయినట్టు చైర్ పర్సన్ తెలిపారు. మరణించిన వారి కుటుంబాల నుండి ఉద్యోగాలు ఇప్పించే విషయంపై ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు చనిపోయిన వారి కుటుంబాలకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తామని సభ్యులకు తెలిపారు. మంచినీటి కొరత విషయమై భగీరథ వాటర్ ను సకాలంలో అందించేందుకు కృషి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ సాధారణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పెండే ల రాజు, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, మేనేజర్ అంకుష్ షావలి, ఆర్ఐ శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్నో టీమ్‌లో ముదురుతున్న కెప్టెన్సీ లొల్లి.. పంత్ పని అయిపోయిందా?






ఐపీఎల్ 2026 సీజన్ లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జీ) జట్టుకు ఒక పీడకలలా మారుతోంది. ఆడిన 8 మ్యాచ్‌లలో కేవలం రెండింటిలో మాత్రమే గెలిచి, పాయింట్ల పట్టికలో అట్టడుగున (10వ స్థానం) నిలిచింది. జట్టు ప్రదర్శనతో పాటు కెప్టెన్ రిషభ్ పంత్ ఫామ్ కూడా ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ ప్లేయర్ వసీం జాఫర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. పంత్‌ను కెప్టెన్సీ నుంచి తప్పించాలని ఆయన డిమాండ్ చేయడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.వసీం జాఫర్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ లక్నో జట్టు పరిస్థితిపై ఘాటుగా స్పందించారు. “రిషభ్ పంత్‌పై కెప్టెన్సీ భారం ఎక్కువగా ఉంది. దీనివల్ల అతను బ్యాటర్‌గా రాణించలేకపోతున్నాడు. అతన్ని కేవలం ఒక ప్లేయర్‌గా మాత్రమే ఆడేందుకు స్వేచ్ఛనివ్వాలి. అతనికి పూర్తి స్వేచ్ఛనిస్తేనే మ్యాచ్‌లు గెలిపించగలుగుతాడు. నా దృష్టిలో ఎయిడెన్ మార్‌క్రమ్ లక్నోకు సరైన కెప్టెన్. అతను మానసికంగా చాలా ధృడంగా ఉంటాడు, సౌతాఫ్రికా జట్టును అద్భుతంగా నడిపించిన అనుభవం అతనికి ఉంది. ఆటగాళ్ల నుంచి అత్యుత్తమ ప్రదర్శనను ఎలా రాబట్టాలో మార్‌క్రమ్‌కు బాగా తెలుసు” అని జాఫర్ అభిప్రాయపడ్డారు.ఈ సీజన్ లో లక్నో సూపర్ జెయింట్స్ ప్రదర్శన అత్యంత దారుణంగా ఉంది. ఆడిన 8 మ్యాచ్‌లలో ఏకంగా 6 మ్యాచ్‌లలో ఓటమి పాలైంది. కేవలం 4 పాయింట్లు, -1.106 నెట్ రన్ రేట్ తో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉంది. లక్నో జట్టు ఇప్పుడు ఆటలో ఎక్కడా ఐక్యత ఉన్నట్లు కనిపించడం లేదని, మైదానంలో ఆటగాళ్లు పూర్తిగా చెల్లాచెదురై పోతున్నారని జాఫర్ విమర్శించారు. ఒకవేళ తను గనుక డగౌట్‌లో ఉంటే, మొదటి పనిగా మార్‌క్రమ్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తానని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో లక్నో ప్లేఆఫ్స్ చేరుకోవడం దాదాపు అసాధ్యం. జట్టు ఇంకా 6 లీగ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఒకవేళ అద్భుతం జరిగి ఆ 6 మ్యాచ్‌లలో గెలిచినా జట్టుకు 16 పాయింట్లు మాత్రమే వస్తాయి. కానీ, దారుణమైన నెట్ రన్ రేట్ వల్ల 16 పాయింట్లు వచ్చినా టాప్-4 లో చోటు దక్కించుకోవడం చాలా కష్టం. బ్యాటింగ్‌లో పంత్ ఫామ్ కోల్పోవడం, బౌలింగ్‌లో పస లేకపోవడం జట్టును పీడిస్తున్నాయి. ఒకవేళ యాజమాన్యం జాఫర్ సలహాను పాటిస్తే, సీజన్ చివరి దశలోనైనా లక్నో గెలుపు బాట పడుతుందేమో చూడాలి.

# నాడు ఐపీఎల్ హిస్టరీలోనే డేంజరస్ బ్యాటర్.




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ అనేక సంచలనాలకు వేదికవుతోంది. మైదానంలో పరుగుల వరద పారుతున్నా, ఒకప్పుడు బౌలర్లను వణికించిన ఒక స్టార్ ఆటగాడు మాత్రం ఇప్పుడు దారుణంగా విఫలమవుతున్నాడు. భారీ ధర పలికిన ఈ ఆటగాడి పేలవ ప్రదర్శన చూస్తుంటే, వచ్చే ఏడాది వేలంలో అతడిని కొనేవారే ఉండరన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**వెస్టిండీస్ విధ్వంసకర వీరుడికి ఏమైంది?**

మనం మాట్లాడుకుంటున్నది వెస్టిండీస్ స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ నికోలస్ పూరన్ గురించి. ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగంగా పరుగులు సాధించే ఆటగాళ్లలో పూరన్ ఒకడు. లక్నో సూపర్ జెయింట్స్ జట్టు అతడిపై ఉంచిన నమ్మకం, వెచ్చించిన కోట్లు అన్నీ ఇన్నీ కావు. కానీ, ఈ సీజన్‌లో అతడి బ్యాట్ పూర్తిగా మూగబోయింది. మైదానంలోకి రావడం, తక్కువ పరుగులకే వెనుదిరగడం అతడికి పరిపాటిగా మారింది. 2026 సీజన్ ఆరంభానికి ముందే లక్నో జట్టు అతడిని భారీ ధరకు అట్టిపెట్టుకుంది, కానీ ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో పూరన్ విఫలమయ్యాడు.

**భారీ జీతం.. చెత్త ప్రదర్శన..**

నికోలస్ పూరన్ ప్రతిభను గుర్తించి లక్నో సూపర్ జెయింట్స్ యాజమాన్యం అతడికి ఏకంగా 21 కోట్ల రూపాయల భారీ పారితోషికాన్ని అందించింది. గత సీజన్లలో మెరుపులు మెరిపించిన పూరన్, ఈసారి మాత్రం లక్నో పాలిట శాపంగా మారాడు. ప్రస్తుత సీజన్‌లో ఇప్పటివరకు 8 మ్యాచ్‌లు ఆడిన పూరన్, కేవలం 82 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఇందులో దారుణమైన విషయం ఏమిటంటే, అతడి సగటు కేవలం 10.25 మాత్రమే ఉండగా, స్ట్రైక్ రేట్ 81.19 కి పడిపోయింది. భారీ హిట్టర్‌గా పేరున్న ఆటగాడు కనీసం బంతిని సరిగ్గా కనెక్ట్ చేయలేకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

**గత సీజన్ వైభవం మాయం..**

2025 సీజన్‌లో పూరన్ ఆడిన తీరు అద్భుతం. అప్పట్లో 14 మ్యాచ్‌ల్లో 43.67 సగటుతో 524 పరుగులు చేశాడు. దాదాపు 196 స్ట్రైక్ రేట్‌తో బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఆ సీజన్‌లో 5 అర్ధ సెంచరీలు చేయడమే కాకుండా, 45 ఫోర్లు, 40 సిక్సర్లు బాదాడు. ఆ ప్రదర్శన చూసే యజమాని సంజీవ్ గోయెంకా అతడి జీతాన్ని 16 కోట్ల నుంచి 21 కోట్లకు పెంచారు. కానీ ఇప్పుడు పెరిగిన జీతానికి తగ్గట్టుగా ప్రదర్శన పాతాళానికి పడిపోయింది.

**వచ్చే సీజన్‌లో అన్-సోల్డ్ ముప్పు?**

ప్రస్తుతం 31 ఏళ్ల వయసులో ఉన్న పూరన్, తన కెరీర్‌లోనే అత్యంత గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నాడు. లక్నో జట్టు అతడిని వచ్చే సీజన్ కంటే ముందే విడుదల చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఒకవేళ పూరన్ వేలంలోకి వస్తే, ప్రస్తుత ఫామ్‌ను దృష్టిలో ఉంచుకుని ఏ ఫ్రాంచైజీ కూడా అంత భారీ మొత్తాన్ని వెచ్చించడానికి సిద్ధంగా ఉండకపో పూరన్ అమ్ముడుపోకుండా మిగిలిపోయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.

# ఆరెంజ్ క్యాప్ రేసులో కింగ్ కోహ్లీ జంప్.



ఐపీఎల్ 2026 సీజన్ రసవత్తరంగా సాగుతోంది. మైదానంలో ఫోర్లు, సిక్సర్ల వర్షం కురుస్తుంటే.. మరోవైపు బ్యాటర్ల మధ్య ఆరెంజ్ క్యాప్ కోసం పోరు క్లైమాక్స్ రేంజ్‌కు చేరుకుంది. తాజాగా ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరిగిన 39వ మ్యాచ్ తర్వాత ఈ జాబితాలో అనూహ్య మార్పులు చోటు చేసుకున్నాయి. కింగ్ కోహ్లీ తన పరుగుల వేటను కొనసాగిస్తూ టాప్ 5లోకి దూసుకొచ్చారు.ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ కేవలం 15 బంతుల్లోనే 23 పరుగులు చేసి అజేయంగా నిలిచారు. ఈ చిన్న ఇన్నింగ్స్‌తోనే ఆయన ఆరెంజ్ క్యాప్ జాబితాలో నాలుగో స్థానానికి చేరుకున్నారు. ఈ క్రమంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర బ్యాటర్ హెన్రిక్ క్లాసెన్, గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను ఆయన వెనక్కి నెట్టేశారు. 8 మ్యాచ్‌లలో 58.50 సగటుతో 351 పరుగులు చేసిన కోహ్లీ, మరోసారి తనేంటో నిరూపించుకున్నారు.హ్ ఓపెనర్ అభిషేక్ శర్మ బ్యాటింగ్ చూస్తుంటే ముచ్చటేస్తోంది. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ ఆయన తల పైనే మెరుస్తోంది. ఆడిన 8 మ్యాచ్‌లలో 380 పరుగులు చేసిన అభిషేక్, 212కు పైగా స్ట్రైక్ రేట్‌తో బౌలర్లను వణికిస్తున్నాడు. క్లీన్ హిట్టింగ్‌తో పరుగుల వరద పారిస్తున్న అభిషేక్, ప్రస్తుతం ఈ సీజన్‌లో అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్‌గా నిలిచాడు.జాబితాలో రెండో స్థానంలో ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ కె.ఎల్ రాహుల్ ఉన్నారు. ఆయన 8 మ్యాచ్‌లలో 358 పరుగులు చేసి అభిషేక్ శర్మకు గట్టి పోటీ ఇస్తున్నారు. ఇక మూడో స్థానంలో 15 ఏళ్ల వండర్ బాయ్ వైభవ్ సూర్యవంశీ ఉండటం విశేషం. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న ఈ కుర్రాడు 234 స్ట్రైక్ రేట్‌తో 357 పరుగులు చేసి అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. చిన్న వయసులోనే ఇంతటి పరిణతితో ఆడటం క్రికెట్ పండితులను సైతం మంт్ర ముగ్ధులను చేస్తోంది.

# మీరు లోన్ ఈఎంఐ చెల్లించకుంటే ఎంత పెనాల్టీ పడుతుంది?




బ్యాంకు పర్సనల్ లోన్, హోమ్ లోన్ తీసుకుంటే క్రమం తప్పకుండా ఈఎంఐలు చెల్లించడం తప్పనిసరి ఒక వేళ చెల్లించని పక్షంలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది. అయితే మీరు ఒక నెల పాటు మీ గృహ రుణ జువీ×ని సకాలంలో చెల్లించలేకపోతే భయపడాల్సిన అవసరం లేదు. ఇది తరచుగా జీతం ఆలస్యం, ఊహించని ఖర్చులు లేదా వైద్య అత్యవసర పరిస్థితుల కారణంగా జరుగుతుంది. జువీ× గడువు తేదీ ముగిసిన వెంటనే బ్యాంక్ వ్యవస్థ మీ ఖాతాను గడువు ముగిసినట్లు చూపించడం ప్రారంభిస్తుంది. ప్రారంభంలో మీకు టెక్స్ట్ సందేశం లేదా ఇమెయిల్ ద్వారా రిమైండర్ అందుతుంది. ఆలస్యం మరికొన్ని రోజులు కొనసాగితే బ్యాంక్ కలెక్షన్ బృందం కాల్ చేసి కారణాన్ని విచారించవచ్చు.

ఈ ఆలస్యానికి బ్యాంక్ ఆలస్య చెల్లింపు ఛార్జీ లేదా జరిమానా వడ్డీని విధిస్తుంది. ఈ మొత్తం బ్యాంక్, రుణ ఒప్పందాన్ని బట్టి మారుతుంది. ఇది సాధారణంగా బాకీ ఉన్న జువీ×పై అదనపు వడ్డీగా జోడిస్తారు. ఆలస్యం ఎంత ఎక్కువగా ఉంటే ఛార్జ్ అంత ఎక్కువగా ఉంటుంది. ఆలస్యం జరిగితే వీలైనంత త్వరగా చెల్లించడం మంచిది.ఇది కూడా చదవండి: ఒక బ్యాంకులో ఎన్ని లక్షలు ఉంచాలో మీకు తెలుసా..? నియమాలు ఏంటిఒకే ఒక్క జువీ× ఆలస్యం వల్ల తమ క్రెడిట్ స్కోరు తగ్గుతుందని ప్రజలు తరచుగా భయపడతారు. అయితే బ్యాంకులు సాధారణంగా జువీ× 30 రోజుల కంటే ఎక్కువ ఆలస్యం అయితే మాత్రమే క్రెడిట్ బ్యూరోలకు సమాచారాన్ని నివేదిస్తాయి. మీరు ఒక నెలలోపు బ్యాలెన్స్‌ను తిరిగి చెల్లిస్తే దాని ప్రభావం పెద్దగా ఉండదు. అయితే, జువీ×లు పదే పదే ఆలస్యం అయితే, మీ జ×దీ×ూ స్కోరు వేగంగా పడిపోవచ్చు. భవిష్యత్తులో కొత్త రుణం పొందడం కష్టమవుతుందిబ్యాంకు ఆ ఇంటిని తిరిగి స్వాధీనం చేసుకోగలదా?ఈఎంఐ మిస్ అయిన వెంటనే ఇంటిని లీగల్ నోటీసు లేదా స్వాధీనం చేసుకోవు. బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం.. వరుసగా 90 రోజులు చెల్లింపులు చేయకపోతేనే రుణాన్ని చీూగా పరిగణించాలి. అప్పుడే తదుపరి చట్టపరమైన చర్యలు ప్రారంభమవుతాయి. దీని అర్థం ఒక నెల పాటు చెల్లించకపోవడం వల్ల మీ ఇల్లు కోల్పోయే ప్రమాదం ఉండదు. కానీ నిరంతర నిర్లక్ష్యం ఖరీదైనది కావచ్చు.అటువంటి పరిస్థితిలో ఏమి చేయాలి?మీరు జువీ× మిస్ అయి ఉంటే మీ బ్యాంకును సంప్రదించి కారణాన్ని వివరించండి. జరిమానాతో సహా మొత్తాన్ని వీలైనంత త్వరగా తిరిగి చెల్లించడానికి ప్రయత్నించండి. సమస్య కొనసాగితే మీరు బ్యాంకుతో రీషెడ్యూల్ లేదా మారటోరియం వంటి ఆప్షన్‌ల గురించి బ్యాంకు సిబ్బందితో చర్చించవచ్చు.

# డీమార్ట్‌లో షాపింగ్‌కు వెళుతున్నారా..? ఈ 3 పనులు చేస్తే భారీగా డబ్బులు ఆదా.




నెలవారీ సరుకుల కోసం చాలామంది డీమార్ట్‌కు వెళుతుంటారు. నెలకు సరిపోయే సరుకులను ఒకేసారి కొనుగోలు చేస్తారు. డీమార్ట్‌లో అనేక వస్తువులపై వన్ ప్లస్ వన్, భారీ ఆఫర్లు, డిస్కౌంట్స్ అందుబాటులో ఉంటాయి. దీంతో తక్కువ ధరకే ఇంట్లోకి అవసరమయ్యే ప్రతీ వస్తువు ఒకేచోట లభిస్తుంది. అందుకే డీమార్ట్‌కు వెళ్లి షాపింగ్ చేసేందుకు చాలామంది ఇష్టపడుతుంటారు. అయితే ఆఫర్లను చూసి ఆకర్షితులై చాలామంది ఏది పడితే అది అవసరం లేకపోయినా కొనుగోలు చేస్తుంటారు. దీని వల్ల బిల్లు పెరిగిపోతుంది. కానీ చిన్న చిట్కాలు పాటించడం వల్ల డబ్బులు భారీగా ఆదా చేసుకోవచ్చు. అదెలానో చూడండి.

**యాప్‌లో ధరలు చెక్ చేసుకోండి**

ప్రస్తుతం డీమార్ట్ యాప్ అందుబాటులో ఉంది. మీరు షాపింగ్‌కు వెళ్లేముందు ఒకసారి యాప్‌లో ధరలు చెక్ చేసుకోండి. మీకు ఇంట్లోకి ఏ వస్తువులైతే కొనుగోలు చేయాలన ుకుంటున్నారో వాటి ధరలు చెక్ చేయండి. కొన్నిసార్లు స్టోర్‌లో కంటే యాప్‌లోనే ధరలు తక్కువగా ఉంటాయి. అలాగే యాప్‌లో అనేక ఆఫర్లు కూడా ఉంటాయి. దీని వల్ల మీరు స్టోర్‌కు వెళ్లడం కంటే ఆన్‌లైన్‌లోనే షాపింగ్ చేయడం వల్ల డబ్బులు పొదుపు చేసుకోవచ్చు. అంతేకాకుండా మీ ప్రయాణ ఖర్చులు, సమయం కూడా ఆదా అవుతాయని చెప్పవచ్చు.డీమార్ట్ సొంత బ్రాండ్స్ డీమార్ట్‌లో ఇంటర్నేషన్ బ్రాండ్స్ నుంచి లోకల్ బ్రాండ్ల వస్తువుల వరకు అన్నీ అందుబాటులో ఉంటాయి. అయితే డీమార్ట్ సొంత బ్రాండ్ల వస్తువులు కూడా అందుబాటులో ఉంటాయి. మిగతా బ్రాండ్లతో పోలిస్తే స్వంత బ్రాండ్ల ధరలు కాస్త తక్కువగా ఉంటాయి. పైన షెల్పుల్లో ఉంచుతారు. ఇక ఎండ్ మిగతా ప్రీమియం బ్రాండ్ల కంటే వీటి ధరలు 20 నుంచి 40 శాతం వరకు తక్కువగా ఉంటాయి. అలాగే ఈ వస్తువుల క్వాలిటీ కూడా మెరుగ్గానే ఉంటుంది. ఇక డీమార్ట్ సొంత బ్రాండ్ కలిగిన ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. అలాగే డీమార్ట్‌లో ఆఫర్లను చూసి చాక్లెట్లు, బిస్కెట్లు లాంటి వాటిని ఎక్కువగా కొనుగోలు చేసి డబ్బులు వృథా చేసుకోవద్దు.షెల్ఫ్‌లు గమనించండి

డీమార్ట్‌లో ఎక్కువ ధర కలిగిన వస్తువులను మీ కంటికి కనిపించే ఎత్తులో ఉంచుతారు. ధరలు తక్కువ, డిస్కౌంట్స్ ఉన్న వస్తువులను కింద, పైన షెల్పుల్లో ఉంచుతారు. ఇక ఎండ్ షెర్పులు, చివరి వరుసలో ఉన్న షెర్పుల్లో భారీ డిస్కౌంట్‌తో కూడిన వస్తువులను పెడుతూ ఉంటారు. ఇక క్లియరెన్స్, ప్రమోషన్ సేల్ పేరిట భారీ ఆఫర్లను ఇస్తూ ఉంటారు. డీమార్ట్‌లో షాపింగ్ చేసేటప్పుడు వీటిని గమనించండి.

# గోల్డ్ లోన్ / పర్సనల్ లోన్.. ఏది తీసుకుంటే మంచిది?




ఎమర్జెన్సీగా డబ్బు అవసరం వచ్చినప్పుడు గోల్డ్ లోన్ తీసుకోవాలా? లేదా పర్సనల్ లోన్ తీసుకోవాలా? అనే డౌట్ చాలామందిలో కనిపిస్తోంది. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ లోన్ తీసుకోవాలి అనేది వ్యక్తిగత పరిస్థితులు, అవసరాలపై ఆధారపడి ఉంటుందని అంటున్నారు. మరి అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..గోల్డ్ లోన్ విషయంలో ప్రధాన ప్రయోజనం తక్కువ వడ్డీ రేటు. బంగారం తాకట్టు పెట్టి రుణం తీసుకోవడం వల్ల బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలు తక్కువ రిస్క్‌గా భావిస్తాయి. అందువల్ల పర్సనల్ లోన్‌తో పోలిస్తే వడ్డీ సాధారణంగా తక్కువగా ఉంటుంది. అదనంగా గోల్డ్ లోన్ త్వరగా మంజూరు అవుతుంది, క్రెడిట్ స్కోర్ ప్రభావం తక్కువగా ఉంటుంది. అత్యవసరంగా తక్కువ ఖర్చుతో డబ్బు అవసరమైనప్పుడు ఇది అనుకూలంగా ఉంటుంది. అయితే బంగారం తాకట్టు పెట్టాల్సి ఉండటం ప్రధాన లోపంగా నిపుణులు చెబుతున్నారు. చెల్లింపులు ఆలస్యమైతే బంగారం వేలం వేయబడే ప్రమాదం ఉంటుంది.మరోవైపు పర్సనల్ లోన్ పూర్తిగా అన్‌సెక్యూర్డ్ రుణం. ఎలాంటి తాకట్టు అవసరం లేకుండా బ్యాంకులు మంజూరు చేస్తాయి. అందువల్ల బంగారం లేదా ఆస్తి లేకున్నా తీసుకోవచ్చు. వినియోగంలో కూడా పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. కానీ దీనిపై వడ్డీ రేటు సాధారణంగా ఎక్కువగా ఉంటుంది. క్రెడిట్ స్కోర్ బలంగా లేకపోతే రుణం మంజూరు కావడం కష్టమవుతుంది లేదా వడ్డీ మరింత పెరుగుతుంది.నిపుణుల సూచన ప్రకారం, తక్కువ వడ్డీతో త్వరగా రుణం కావాలనుకునే వారు, బంగారం అందుబాటులో ఉన్న వారు గోల్డ్ లోన్ వైపు మొగ్గు చూపవచ్చు. అయితే తాకట్టు పెట్టడానికి బంగారం లేకపోతే లేదా ఆస్తిని రిస్క్‌లో పెట్టాలనిపించకపోతే పర్సనల్ లోన్ సరైన ఎంపిక అవుతుంది. మొత్తంగా అవసరం, తిరిగి చెల్లించే సామర్థ్యం, వడ్డీ భారం వంటి అంశాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవడం ఉత్తమమని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.




## సందీప్ రెడ్డి వంగ డైరెక్టర్ అవ్వకముందే నాకు పరిచయం

నటుడు హర్షవర్ధన్, ప్రస్తుత అగ్ర దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కెడి సినిమా సమయంలో సహాయ దర్శకుడిగా పనిచేసిన రోజులను గుర్తు చేసుకుంటూ, అప్పటి వంగా ప్రవర్తన, వ్యక్తిత్వం గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. అక్కినేని నాగార్జున నటించిన కెడి చిత్రంలో హర్షవర్ధన్ పూర్తి నిడివి పాత్ర పోషించారు. వంగాను "మట్టిలో మాణిక్యం"గా అభివర్ణించిన హర్షవర్ధన్, అప్పట్లోనే సందీప్ డౌన్ టు ఎర్త్ వ్యక్తి అని, సినిమా తప్ప మరో ప్రపంచం తెలియదని పేర్కొన్నారు. తాను మాట్లాడినప్పుడు చిన్న గ్యాప్ వస్తే, పక్కకు వచ్చి కూర్చొని సినిమాకు సంబంధించిన ప్రశ్నలు అడిగేవారని, ఇది అతనిలోని అంకితభావాన్ని చాటిందని తెలిపారు.కెడి దర్శకుడు కె.కె. కిరణ్ బృందంలో శ్రీకాంత్ వంటి కాస్ట్యూమ్ డిపార్ట్‌మెంట్ సభ్యులతో సహా వంగా వంటి వారిని ఎంపిక చేసుకోవడం, కిరణ్ ప్రత్యేకమైన రుచి, విలక్షణమైన క్రాఫ్ట్ టాలెంట్‌కు నిదర్శనమని హర్షవర్ధన్ అన్నారు. ఆ బృందంలోని అందరిలో సందీప్ తనకు బాగా కనెక్ట్ అయ్యారని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు సందీప్ రెడ్డి వంగా ఎంత పెద్ద దర్శకుడైనా, తనతో ఉన్న అనుబంధం మాత్రం అలాగే ఉందని తెలిపారు. అర్జున్ రెడ్డి సమయంలో తన నంబర్ తీసుకుని మెసేజ్ చేయడం పెద్ద విషయం కాదని, అయితే ఎప్పుడైనా ఎదురైనప్పుడు మాట్లాడే తీరును బట్టి, తాను వని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు సందీప్ రెడ్డి వంగా ఎంత పెద్ద దర్శకుడైనా, తనతో ఉన్న అనుబంధం మాత్రం అలాగే ఉందని తెలిపారు. అర్జున్ రెడ్డి సమయంలో తన నంబర్ తీసుకుని మెసేజ్ చేయడం పెద్ద విషయం కాదని, అయితే ఎప్పుడైనా ఎదురైనప్పుడు మాట్లాడే తీరును బట్టి, తాపాట్లాడాలా వద్దా అని ఆలోచిస్తానని అన్నారు. ఫేస్‌బుక్‌లో వంగాకు తాను పంపిన సందేశానికి "సర్ లెట్స్ క్యాచ్ అప్ సర్" అని వంగా వెంటనే బదులివ్వడం, వారి పాత అనుబంధాన్ని గుర్తు చేసిందని వివరించారు.సందీప్ రెడ్డి అర్జున్ రెడ్డి సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యారు. మొదట సినిమాతోనే బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించారు. ఈ మూవీ తర్వాత సందీప్ రెడ్డి తెరకెక్కించే ప్రాజెక్టులపై విపరీతమైన క్రేజ్ నెలకొంది. ఈ క్రమంలోనే యానిమల్ మూవీతో మరోసారి సెన్సేషన్ అయ్యారు. ఈ సినిమా క్రియేట్ చేసిన ప్రభంజనం గురించి చెప్పక్కర్లేదు.



## ఆ హీరో నాకు చాలా చాలా స్పెషల్.

అనుష్క శెట్టి తన సినీ రంగ ప్రవేశాన్ని ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఆమె సినీ ప్రస్థానం పూరి జగన్నాథ్ గారి ద్వారా మొదలైందని వెల్లడించారు. ఈ నివాస్ భార్య, తన యోగా స్నేహితురాలు శ్రీను అన్న ద్వారా పూరి జగన్నాథ్ ని కలవమని సూచించినప్పుడు, అనుష్క స్వతహాగా సిగ్గరి కావడంతో మొదట నిరాకరించారు. అప్పుడు ఆమె ముంబైలో ఒక సంవత్సరం పాటు ఉన్నారు. పూరి జగన్నాథ్ కి ఫోన్ చేయమని అడిగినా, భయంతో ఫోన్ చేయలేదని, "చేశాను, కానీ కుదరదు" అని అబద్ధం చెప్పానని ఆమె గుర్తు చేసుకున్నారు. తన యోగా గురువు భరత్ కి కూడా ఇలాగే అబద్ధం చెప్పారట.మొదట వెనుకాడినా, మళ్లీ అవకాశం వచ్చినప్పుడు, తన చుట్టూ ఉన్నవారు ప్రోత్సహించడంతో పూరి జగన్నాథ్ ని కలిశారు. చిన్నప్పటి నుండి సినిమాలను, టీవీని చూడని అనుష్కకు పోర్ట్‌ఫోలియో చిత్రాలు ఉండాలనే విషయం తెలియదు. కలిసినప్పుడు ఫోటో ఉందా అని అడిగితే, పర్సులో ఉన్న పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను ఇచ్చారట. అయినప్పటికీ, పూరి జగన్నాథ్ ఆమె అమాయకత్వాన్ని మెచ్చుకుని నవ్వారట. మరుసటి రోజు హైదరాబాద్ రమ్మని పిలిచారు, అయితే ఆమెకు యోగా క్లాసులు ఉన్నందున రాలేనని, శుక్రవారం వస్తానని చెప్పడంతో ఒక స్నేహితురాలు "అది వాళ్లకు ఆటిట్యూడ్ లాగా అనిపిస్తుంది" అని హెచ్చరించిందట. అయితే అది తన అమాయకత్వం అని అనుష్క తెలిపారు. గురువారం సాయంత్రం పూరి జగన్నాథ్ మళ్లీ ఫోన్ చేసి, క్లాసులు అయ్యాక రమ్మని చెప్పడంతో హైదరాబాద్ వెళ్లారు.మొదట వెనుకాడినా, మళ్లీ అవకాశం వచ్చినప్పుడు, చిత్రాలు ఉండాలనే విషయం తెలియదు. కలిసినప్పుడు ఫోటో ఉందా అని అడిగితే, పర్సులో ఉన్న పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను ఇచ్చారట. అయినప్పటికీ, పూరి జగన్నాథ్ ఆమె అమాయకత్వాన్ని మెచ్చుకుని నవ్వారట. మరుసటి రోజు హైదరాబాద్ రమ్మని పిలిచారు, అయితే ఆమెకు రమ్మని చెప్పడంతో హైదరాబాద్ వెళ్లారు.షన్ కోసం వెళ్ళినప్పుడు, నాగార్జున మాస్ సినిమా షూటింగ్ చేస్తున్నారు. అదొక ఆడిషన్ అని తనకు అస్సలు తెలియదని, సినిమా చేయమని పిలిచారు కాబట్టి వెళ్తున్నాను అనుకున్నానని అనుష్క చెప్పారు. అక్కడ మేకప్ టెస్ట్ జరిగింది. అదే ఆడిషన్ కు పర్మీత్ తక్కర్ అనే మిస్ ఇండియా పోటీదారు కూడా వచ్చిందని, ఆమెకు మేకప్ గురించి, ఫోటోషూట్‌ల గురించి పూర్తిగా తెలుసునని అనుష్క వివరించారు. ఫోటోషూట్ సమయంలో సంగీతం, ఫ్యాన్ ఉపయోగించడం చూసి తనకు డాన్స్ చేయమంటారేమో అని భయం వేసిందట.

## అమ్మవారు చాలా పవర్‌ఫుల్.. ఆ గుడికి వెళ్లాకే నా లైఫ్ మారిపోయింది..




అక్కడి సినిమా ఇండస్ట్రీలోకి కమల్ హాసన్ వారసురాలిగా ఎంట్రీ ఇచ్చింది శ్రుతిహాసన్. యూనివర్సల్ హీరో కమల్ హాసన్ కూతురు అయినప్పటికీ తన టాలెంట్ తోనే ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. మొదట్లో సింగర్ గా చేసిన ఈ అమ్మడు ఆతర్వాత హీరోయిన్ గీతా మారిపోయింది. అనగనగ ఓ ధీరుడు అనే సినిమాతో హీరోయిన్ గా కెరీర్ మొదలు పెట్టిన ఈ అమ్మడు ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. కాగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన గబ్బర్ సింగ్ సినిమాతో హిట్ అందుకుంది. అంతే ఆ సినిమా తర్వాత అమ్మడి రేంజ్ మారిపోయింది. వరుస సినిమాలతో బిజీ అయ్యింది. తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేసింది ఈ ముద్దుగుమ్మ..కేవలం హీరోయిన్ గానే కాదు సింగర్ గాను ప్రతిభ చాటుకుంటుంది శ్రుతిహాసన్. ఇటీవలే వారణాసి సినిమా కోసం సంచారి అనే సాంగ్ పాడింది. ఇక ప్రభాస్ నటించిన సలార్ సినిమాతో పాన్ ఇండియా హీరోయిన్ గా మారిపోయింది శ్రుతిహాసన్. ఆమధ్య శ్రుతి రెండుసార్లు ప్రేమలో పడింది. కానీ ప్రేమ ఈ అమ్మడికి కలిసిరాలేదనే చెప్పాలి.. దాంతో తాను ప్రస్తుతం సింగిల్ గానే ఉన్నా అంటూ తెలిపింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో శ్రుతి తన భక్తి భావన గురించి ఓ ఇంటర్వ్యూలో తెలిపింది.

ఇది కూడా చదవండి : అప్పుడు ఈవెంట్‌లో పన్నీరు చల్లింది.. ఇప్పుడు కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్..

ఈ అమ్మడికి క్రేజ్ మాములుగా లేహీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు సక్సెస్ ఫుల్ గా దూసుకుపోతుంది.కెరీర్ బిగినింగ్ లో హిట్ కోసం కష్టపడ్డ ఈ చిన్నదానికి దు

ఇటీవల శ్రుతిహాసన్ అస్సాంలోయూనివర్సల్ హీరో కమల్ హాసన్ కూతురు శ్రుతిహాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు సక్సెస్ ఫుల్ గా దూసుకుపోతుంది.కెరీర్ బిగినింగ్ లో హిట్ కోసం కష్టపడ్డ ఈ చిన్నదానికి ఇప్పుడు వరుస హిట్స్ వస్తున్నాయి. ఇటీవలే సలార్ సినిమాతో పాన్ ఇండియా హీరోయిన్ గా మారిపోయిందిని గువాహటిలో నీలాచల్ కొండ పై ఉన్న కామాఖ్యా టెంపుల్( వారాహి అమ్మవారు) ను దార్శించుకుంది. వారాహి అమ్మవారిని దర్శించుకున్న తర్వాత తన జీవితంలో మంచి మార్పులు వచ్చాయని శ్రుతి చెప్పుకొచ్చింది. ఇటీవల నేను వారాహీ మాత ఆలయానికి వెళ్లాను. మనమే కాదు.దేవుళ్ళు కూడా మనల్ని ఎంచుకుంటారు.యూనివర్సల్ హీరో కమల్ హాసన్ కూతురు శ్రుతిహాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. హీరోయిన్ గా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు సక్సెస్ ఫుల్ గా దూసుకుపోతుంది.కెరీర్ బిగినింగ్ లో హిట్ కోసం కష్టపడ్డ ఈ చిన్నదానికి ఇప్పుడు వరుస హిట్స్ వస్తున్నాయి. ఇటీవలే సలార్ సినిమాతో పాన్ ఇండియా హీరోయిన్ గా మారిపోయింది ఒక మిత్రుడు నన్ను టెంపుల్ కు వెళ్దాం రా అని పిలిచాడు. సరే అని వెళ్ళా.. అది చాలా చిన్న ఆలయమే. అయితే గర్భగుడిలోకి వెళ్లగానే నిజమైన భక్తి పారవశ్యాన్ని పొందాను. ఎలాంటి ఆడంబరం లేదు. వీఐపీల క్యూ లేదు. ఆశ్చర్యంగా అనిపించింది. వారాహి అమ్మవారు శక్తివంతమైన దేవత ' అని నటి శృతి హాసన్ చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.



## ఒక్క ఛాన్స్ కోసం ఆ హీరో తండ్రిని బ్రతిమిలాడా.

ప్రముఖ తమిళ నటుడు సత్యరాజ్ గురిని ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. తమిళ్ హీరో అయినప్పటికీ తెలుగులో పలు సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సత్యరాజ్. ఇక తెలుగు ప్రేక్షకులకు కట్టప్ప పాత్ర ద్వారా మరింత దగ్గరయ్యాడు. ప్రభాస్ హీరోగా నటించిన బాహుబలి సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సత్యరాజ్, ఆ పాత్రలో ఒదిగిపోయి తన నటనతో అందరినీ ఆకట్టుకున్నారు. ఇప్పుడు స్టార్ నటుడిగా రాణిస్తున్న సత్యరాజ్ అంత ఈజీగా ఈ పొజిషన్ కు రాలేదు. ఆయన సినీ ప్రస్థానం ఎన్నో మలుపులతో కూడుకున్నది. కెరీర్ ప్రారంభంలో తెలుగు, తమిళ భాషల్లో విలన్ పాత్రలు పోషించిన ఆయన, ఆ తర్వాత స్టార్ హీరోగా కొనసాగారు. ప్రస్తుతం క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా తమిళ, తెలుగు చిత్రాలలో తనదైన ముద్ర వేస్తున్నారు.సత్యరాజ్ అసలు పేరు రంగరాజు. హిందీ నటుడు రాజేష్ ఖన్నా అంటే ఆయనకు అమితమైన అభిమానం. ఆయన స్ఫూర్తితోనే ఎలాగైనా వెండితెరపై మెరవాలని ఆయనలో ఆశ రగిలింది. అయితేౄర్తి చేయమని సలహా ఇచ్చి శివకుమార్ ఆయనను పంపించేశారట. కానీ సత్యరాజ్ పట్టు వదలకుండా చెన్నైలోనే ఉంటూ అవకాశాల కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు.అలా కమల్ హాసన్ హీరోగా నటించిన సట్టమ్ ఎన్ కైయిల్ చిత్రంలో తొలిసారిగా ఒక కీలకమైన పాత్రలో, ప్రధాన విలన్ అనుచరుడిగా కనిపించారు. ఆ తర్వాత 1985లో కార్తీక్ రఘునాథ్ రూపొందించిన సావి చిత్రంలో తొలిసారిగా హీరోగా నటించి, తన నటనా ప్రస్థానంలో మరో అడుగు వేశారు. సత్యరాజ్ తన సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్నారు. తమిళనాడు ప్రభుత్వం నుండి కలైమామణి అవార్డు, ఎం.జి.ఆర్ అవార్డు, పెరియార్ అవార్డులను అందుకున్నారు. అంతేకాకుండా, ఫిలింఫేర్ అవార్డులు, విజయ్ అవార్డులు కూడా ఆయనను వరించాయి. బాహుబలి చిత్రంలో కట్టప్ప పాత్ర ఆయనను యావత్ ప్రపంచానికి పరిచయం చేసింది.

## ఆ హీరో కామెడీ అనుకుంటారు.. కానీ అతడు గొప్ప నటుడు..



టాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ శ్రీను వైట్ల , మాస్ మహారాజా రవితేజల కాంబినేషన్ అనగానే మనకు వెంటనే గుర్తొచ్చేవి 'నీ కోసం', 'వెంకీ', 'దుబాయ్ శీను' వంటి సూపర్ హిట్ చిత్రాలు. వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం కేవలం దర్శకుడు, నటుడి స్థాయిలోనే కాకుండా అంతకు మించిన స్నేహంలా ఉంటుంది. తాజాగా రవితేజ గురించి శ్రీను వైట్ల పంచుకున్న కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయిమే మారిపోతుందని, అందరినీ ఉత్సాహంగా ఉంచుతూ పనిని సులభతరం చేస్తారని అన్నారు.. రవితేజ కేవలం మాస్ యాక్షన్ మాత్రమే కాకుండా, కామెడీ టైమింగ్‌లో కూడా కింగ్ అని ఆయన తెలిపారు.రవితేజ కెరీర్ ఆరంభం నుండి తన ప్రయాణంలో తోడుగా ఉన్నారని, తన దర్శకత్వ ప్రతిభను నమ్మి అవకాశాలిచ్చిన ఈ సినిమాలో ఆయన పోషించిన వైవిధ్యమైన పాత్రలు ప్రేక్షకులకి కొత్త అనుభూతిని ఇస్తాయని తెలిపారు. రవితేజ బాడీ లాంగ్వేజ్‌కు తగినట్టుగా కథలను సిద్ధం చేయడం తనకు ఎప్పుడూ ఇష్టమని, ఆయనతో పనిచేయడం వల్ల దర్శకుడిగా తనకు ఎంతో స్వేచ్ఛ లభిస్తుందని వివరించారు.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888